


# విజయభాను




విశాఖపట్నం, ఆదివారం 18-06-2023 | VIJAYABHANU DAILY ⋆ VISAKHAPATNAM | సంపుటి : 47 సంచిక : 230 పేజీలు : 08 వెల : 1 రూపాయి

## న్యాయ వ్యవస్థ చట్టాలు చేయలేదు

### మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యానాయుడు



దిల్లీ : చట్టాల రూపకల్పనలో పార్లమెంట్, శాసనసభల ప్రాముఖ్యతను మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యానాయుడు నొక్కి చెప్పారు. ఈ ప్రక్రియలో న్యాయవ్యవస్థ పాత్ర లేదని అన్నారు. జాతీయస్థాయి శాసనకర్తల సమావేశంలోఆయన మాట్లాడుతూ.. న్యాయవ్యవస్థ చట్టాలను చేయలేదని తెలిపారు. శాసన వ్యవస్థ, కార్యనిర్వాహక వ్యవస్థ, న్యాయవ్యవస్థల పాత్రలను భారత రాజ్యాంగం స్పష్టంగా నిర్వచించిందని చెప్పారు. అందువల్ల తామే అత్యున్నతమని భావించి ఆయా వ్యవస్థలు తమ పరిమితులను అధిగమించకూడదని ఆయన వ్యాఖ్యానించారు. "శాసనం చేసే అధికారాలు పూర్తిగా శాసనసభలకు మాత్రమే ఉన్నాయి. శాసన వ్యవస్థ చేసిన చట్టాలు రాజ్యాంగ నిబంధనలకు లోబడి ఉన్నాయో, లేదో న్యాయస్థానాలు నిర్ణయిస్తాయి. అంతేగానీ, న్యాయస్థానాలు చట్టం చేయలేవు. శాసనసభలు చట్టం చేస్తే, కార్యనిర్వాహక వ్యవస్థ దానిని అమలు చేస్తుంది. ఈ క్రమంలో ఎవరైనా తమ పరిధి దాటితే వాళ్లు న్యాయస్థానాలను ఆశ్రయించవచ్చు." అని వెంకయ్య నాయుడు అన్నారు. పార్లమెంట్ చట్టం చేసేంత వరకు ప్రధాన ఎన్నికల కమిషనర్లు, ఎన్నికల కమిషన్ల నియామక అంశంపై ముగ్గురు సభ్యుల కమిటీని ఏర్పాటు చేయాలని సుప్రీం కోర్టు కేంద్రాన్ని ఇటీవల ఆదేశించిన విషయం తెలిసిందే.

దీంతో రాజ్యాంగబద్ధమైన అధికారాల విభజనపై వివాదం తలెత్తింది. ఈ నేపథ్యంలో

తరువాయి 2లో..

## మోదీ రాకకోసం ఆసక్తిగా ప్రవాసులు..

### మోదీ నంబర్ ప్లేట్‌ను ప్రదర్శించిన అభిమాని




మేరీలాండ్: మరికొన్ని రోజుల్లో అమెరికాలో పర్యటించనున్న భారత ప్రధాని నరేంద్ర మోదీకి ఘన స్వాగతం పలికేందుకు అక్కడి ప్రవాస భారతీయులు ఏర్పాట్లు చేస్తున్నారు. అందుకోసం వారు ఎంతో ఉత్సాహంగా ఎదురు చూస్తున్నారు. ఈ సమయంలో ఓ ప్రవాస భారతీయుడు ప్రధానిపై ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు. మేరీలాండ్‌కు చెందిన రాఘవేంద్ర అనే వ్యక్తి కారు నంబర్ ప్లేట్‌పై అని రాయించారు. 'నేను 2016లోనే ఈ ప్లేట్‌ను సిద్ధం చేసుకున్నాను. ప్రధాని మోదీ నాకొక స్ఫూర్తి. సమాజం, దేశం, ప్రపంచం కోసం ఏదైనా మంచి చేయాలనే ప్రేరణను ఆయన నుంచి పొందాను. ఇప్పుడు ప్రధాని ఇక్కడికి వస్తున్నారు. ఆయన్ను ఆహ్వానించేందుకు ఎదురుచూస్తున్నాను'అని రాఘవేంద్ర అన్నారు. అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ఆయన సతీమణి జిల్ బైడెన్ ఆహ్వానం మేరకు మోదీ జూన్ 21 నుంచి 24 వరకు అక్కడ పర్యటించనున్నారు. ఈ సందర్భంగా అమెరికా కాంగ్రెస్‌లో రెండోసారి ప్రసంగిస్తారు. ఈ క్రమంలో శుక్రవారం శ్వేతసౌధం వెలుపల త్రివర్ణ పతాకం రెపరెపలాడింది. దీనిపై న్యూజెర్సీకి చెందిన ప్రవాస భారతీయుడు జెసల్ నార్ మాట్లాడుతూ.. 'శ్వేతసౌధం వద్ద జాతీయ పతాకం రెపరెపలాడటం గర్వంగా, గౌరవంగా ఉంది'అని అన్నారు. టైమ్స్ స్క్వేర్, నయాగరా ఫాల్స్ వంటి ప్రసిద్ధ ప్రాంతాల నుంచి ప్రవాస భారతీయులు స్వాగత సందేశాలు పంపుతున్నారు. ఉన్నత విద్య కోసం వెళ్లిన యువత.. ప్రధానిని ఆహ్వానిస్తూ సామాజిక మాధ్యమాల్లో స్వాగత సందేశాలు పెడుతున్నారు. ఇదిలా ఉంటే.. ఈ పర్యటన నేపథ్యంలో భారత్-అమెరికా సంబంధాలు ఎరో స్థాయి చేరుకుంటాయని అమెరికాలోని భారత దౌత్యవేత్త తరణ్ జిత్‌సింగ్ సందు అన్నారు.

### టెక్నాలజీ ద్వారా సమాజంలో

## సమూల మార్పులు

### చాట్ జీపీటీ, ఏఐ సాంకేతికతను సమర్థంగా వినియోగించుకోవాలి




హైదరాబాద్, (విజయభాను న్యూస్) : టెక్నాలజీ, పాలసీలు సమర్థంగా అమలు చేయడం ద్వారా పేదరికంలేని సమాజాం సాధ్యమవుతుందని తెదేపా అధినేత చంద్రబాబు అన్నారు. గ్లోబల్ ఫోరమ్ ఫర్ సస్టైనబుల్ ట్రాన్స్ఫర్మేషన్ (జీఎఫ్ఎస్‌టీ) ఆధ్వర్యంలో 'డీప్‌టెక్నాలజీస్' అనే అంశంపై జరిగిన సదస్సులో చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. టెక్నాలజీ ద్వారా సమా జంలో సమూల మార్పులు తేవచ్చని, అదే తన జీవిత లక్ష్యమని స్పష్టం చేశారు. భారత దేశానికి ఉన్న అనేక బలాల కారణంగా 2047 నాటికి ప్రపంచ నెంబర్ 1 ఆర్థిక వ్యవస్థ ఉన్న దేశంగా మారుతుందన్నారు. పాలసీ మేకర్స్ సాంప్రదాయ పద్ధతుల్లో ఆలోచిస్తే మంచి ఫలితాలు రావన్నారు. చాట్ జీపీటీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి సాంకేతికతను మనం సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని సూచించారు. మితిమీరిన టెక్నాలజీ వల్ల ఉద్యోగ భద్రతకు ప్రమాదం అనే వాదన తప్పు అని వివరించారు. ఉద్యోగ కల్పనలకు సాంకేతికత కొత్త మార్గాలను, అవకాశాలను

తరువాయి 2లో..

### ఏపీ ప్రజలకు తీపికబురు..

## రుతుపవనాలు విస్తరించడానికి అనుకూల పరిస్థితులు



విశాఖపట్నం : నిప్పుల కుంపటిని తలపిస్తున్న ఉష్ణోగ్రతలతో అల్లాడుతున్న ప్రజలకు తీపికబురు. మరో మూడు రోజుల్లో అంటే ఈ నెల 18-21 మధ్య రాష్ట్రంలో రుతుపవనాలు విస్తరించడానికి అనుకూల పరిస్థితులు ఉన్నాయని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. దీంతో 19 నుంచి చిత్తూరు, అన్నమయ్య, వైఎస్సార్, తిరుపతి, శ్రీ సత్యసాయి జిల్లాల్లో అనేక చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు, అక్కడక్కడ భారీ వర్షాలు కురవవచ్చని వెల్లడించారు. కోస్తాంధ్రలో కొన్నిచోట్ల ఉరుములు, మెరుపులు, పిడుగులతో కూడిన వర్షాలకు ఆస్కారం ఉందని పేర్కొన్నారు. గంటకు 30-40 కి.మీల వేగంతో ఈదురు

తరువాయి 2లో..

### జల వనరుల నిర్వహణలో

## ఏపీకి మూడో స్థానం



ఢిల్లీ:జల వనరుల నిర్వహణలో దేశంలో మూడో ఉత్తమ రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిలిచింది. నీటి నిర్వహణ, సంరక్షణలో రాష్ట్రంలోని చాగల మర్రి కస్తూర్బా పాఠశాలకు రెండవ బహుమతి దక్కింది. నాలుగో జాతీయ నీటి అవార్డుల ప్రదానోత్సవం ఈ రోజు ఢిల్లీలో జరిగింది. అవార్డులను ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌కడ్ ప్రదానం చేశారు. ఏపీ తరపున జలవనరుల శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శశిభూషణ్ ఈ అవార్డులను అందుకున్నారు. ఇక జల వనరుల నిర్వహణలో ఉత్తమ రాష్ట్రంగా మొదటి బహుమతి మధ్యప్రదేశ్ అందుకుంది. ఉత్తమ జిల్లాల్లో తెలంగాణాలోని అదిలాబాద్ జిల్లాకు మూడవ అవార్డ్ గెలుచుకుంది.

గ్రామపంచాయతీ కేటగిరీలో దేశంలో ఉత్తమ గ్రామ పంచాయతీగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జగన్నాథపురం గ్రామానికి అవార్డ్ దక్కింది. హైదరాబాద్‌లోని మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీకి రెండవ అవార్డ్ దక్కించుకోగా..ఉత్తమ పరిశ్రమగా తిరుపతిలోని సీసీఐ ఇండియా లిమిటెడ్‌కు మూడవ బహుమతి వచ్చింది. ఉత్తమ స్వచ్ఛంద సంస్థల విభాగంలో అనంతపురం ఏషియన్ ప్రాటేర్నాకు ప్రత్యేక అవార్డ్ దక్కింది.

## జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమం విద్యార్థులకు వరం

### - విద్యకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యం - జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ మల్లికార్జున

### జిల్లాలో రూ.14,05,000 ప్రోత్సాహకాలు విద్యార్థులకు అందజేత



విశాఖపట్నం, జూన్ 17 : జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమం విద్యార్థులకు మంచి వరం అని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ మల్లికార్జున పేర్కొన్నారు. శనివారం ఉదయం గవర్నమెంట్ క్వీన్ మేరీ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి "జగనన్న ఆణిముత్యాల" అభినందన కార్యక్రమంలో ఆయన ప్రజా ప్రతినిధులతో కలిసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ అధ్యక్షత వహించి నిర్వహించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలతో విద్యార్థుల్లో పోటీతత్వం అలవడుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్య కోసం ఎన్నో విప్లవాత్మకమైన కార్యక్రమాలు చేపట్టిందని, రానున్న ఐదారేళ్లలో కేరళ రాష్ట్రం లా మన రాష్ట్రంలో కూడా అధిక శాతం విద్యావంతులు ఉంటారని అన్నారు. ప్రభుత్వం చేపట్టిన, అమ్మఒడి, గోరుముద్ద, ఇంగ్లీషు మీడియం బోధన, నాడు-నేడు పథకాల వల్ల ఎంతోమంది విద్యార్థులు లబ్ధి పొందారని తెలిపారు. లీడ్ ప్రోగ్రాం ప్రారంభించి, అధికారులు అందరి కృషితో మన జిల్లా రాష్ట్రంలో మూడవ స్థానంలో నిలిచినట్లు తెలిపారు. జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమములో పదవ తరగతి , ఇంటర్మీడియేట్ లో ప్రతీ గ్రూప్ లోను ప్రథమ స్థానం పొందిన విద్యార్థులకు నగదు బహుమతి గా ఇవ్వాలని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి నిర్ణయించారని, దీనిలో భాగం గా మన విశాఖపట్నం జిల్లాలో గల పాఠశాలల నుండి 102 మంది విద్యార్థులకు రూ.3,06,000./- ప్రథమ బహుమతిగాను, 99 మందికి రూ. 1,98,000/- ద్వితీయ బహుమతిగాను, 108 మందికి రూ.1,08,000/- తృతీయ బహుమతిగాను అందజేయడమైనదని తెలిపారు.

అలాగే ప్రతీ నియోజకవర్గం నుండి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతి పొందిన పాఠశాల విద్యార్థులకు 15,000/-, 10,000/-, 5,000/- చొప్పున మరియు కళాశాల విద్యార్థులకు 15,000/- చొప్పున మొత్తం 8,05,000/- రూపాయలు, జిల్లా స్థాయిలో పాఠశాల విద్యార్థులకు 50,000/-, 30,000/-, 15,000/- చొప్పున మరియు కళాశాల విద్యార్థులకు 50,000/- చొప్పున నగదు బహుమతి ని ఇవ్వడమైనదని తెలిపారు.మన జిల్లా నుండి

తరువాయి 2లో..



# ప్లాస్టిక్ నిర్మూలనకు కృషి చేసే వారిని గుర్తిస్తాం

## – జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయి కాంత్ వర్మ

విశాఖపట్నం (విజయభాను న్యూస్) : ప్లాస్టిక్ నిర్మూలనకు కృషి చేసే ప్రతి ఒక్కరిని గుర్తిస్తామని జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయి కాంత్ వర్మ పేర్కొన్నారు. శనివారం అయిన జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో హెూటల్స్, రెస్టారెంట్, జొమాటో, స్విగ్గి ప్రతినిధులతో నిషేధిత ప్లాస్టిక్ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్లాస్టిక్ నిర్మూలనకు ముందుగా హెూటల్, రెస్టారెంట్ యాజమాన్యాలు సహకరించాలని, పర్యావరణ పరిరక్షణ కొరకు ప్లాస్టిక్ నిర్మూలన ఎంతో అవసరమని అందుకు సహకరించిన ప్రతి ఒక్కరిని గుర్తించి సర్టిఫికెట్ తో అభినందిస్తామన్నారు. ప్లాస్టిక్ నిర్మూలన పై అపరాధ రుసుం వసూలు చేయడమే ముఖ్యం కాదని పర్యావరణ పరిరక్షణకే ప్రాధాన్యత ఇస్తున్నామని, అందుకే ప్రతి దుకాణాలపై దాడులు నిర్వహించడం జరుగుతుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్లాస్టిక్ ప్రత్యామ్నాయ వస్తువులు ప్రాజెక్ట్ డైరెక్టర్ యు సి డి వారు మహిళా సంఘాల ద్వారా సప్లై చేసేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. హెూటల్స్ అసోసియేషన్ సభ్యులందరూ సహకరించి దేశంలోనే విశాఖ నగరాన్ని ప్లాస్టిక్ ఫ్రీ సిటీగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా హెూటల్ ప్రతినిధులు మాట్లాడుతూ విశాఖ నగరంలో ప్లాస్టిక్ నిర్మూలనకు మా వంతు కృషి చేస్తామని కమిషనర్




కు హామీ ఇచ్చారు. ఈ సమీక్ష సమావేశంలో జీవీఎంసీ అదనప కమిషనర్ డాక్టర్ వి సన్యాసిరావు, ప్రధాన వైద్యాధికారి సురేష్ కుమార్ వివిధ హెూటల్స్, రెస్టారెంట్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఆహ్లాదానికి పార్కులు అవసరం

## – నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : ఆహ్లాదానికి పార్కులు ఎంతో ఉపయోగపడతాయని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. శనివారం ఆమె మూడవ జోన్ 19వ వార్డు ఎంవిపి సెక్టార్ 2లో జివిఎంసి సాధారణ నిధుల నుండి సుమారు రూ.95 లక్షల వ్యయంతో బృందావనం చిల్డ్రన్ పార్కును రెయిన్ భో థీమ్ పార్కుగా అభివృద్ధి చేసేందుకు తూర్పు నియోజకవర్గం అక్రమాని విజయనిర్మలతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ ఆహ్లాదానికి నగరంలో పార్కులు అవసరమని, పార్కులో అభివృద్ధికి జగనన్న ప్రభుత్వం నిధులు కేటాయించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఎంవిపీ సెక్టార్ 2 లో బృందావనం చిల్డ్రన్ పార్కును రెయిన్ భో థీమ్ పార్కుగా ఏర్పాటు చేసేందుకు నిధులు కేటాయించి శంకుస్థాపన చేసామన్నారు. రెయిన్బో ఆకారంలో వాకింగ్ ట్రాక్ ను వినూత్నంగా ఏర్పాటు చేయడంతో పాటు, పెద్దల నుండి పిల్లల వరకు అందరికీ ఆహ్లాదం కల్పించేందుకు గ్రీనరీ, వ్యాయామ పరికరాలు, మరుగుదొడ్లు, తాగునీరు, విద్యుత్తు, సందర్శికులు కూర్చునేందుకు బెంచీలు, రక్షణ గోడ లాంటి ఎన్నో అభివృద్ధి పనులు ఏర్పాటు చేసామన్నారు.

అనంతరం తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త మాట్లాడుతూ తూర్పు నియోజకవర్గం పరిధిలో ప్రతి వార్డుకు ఒకటి లేదా రెండు పార్కులు ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నామని, అలాగే తూర్పు నియోజకవర్గ పరిధిలో ప్రతి వార్డును ఒక మోడల్ వార్డుగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో జివిఎంసి పర్యవేక్షణ ఇంజనీరు సత్యనారాయణ రాజు, జోనల్ కమిషనర్ విజయలక్ష్మి ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కథనాలు పూర్తిగా అవాస్తవం

### ఖండన

ఆంధ్రవిశ్వవిద్యాలయంలో చెట్ల కొట్టివేతపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసిందంటూ ఈ నెల 15వ తేదీన వివిధ పత్రికలలో వచ్చిన కథనాలు పూర్తిగా అవాస్తవం, సత్యదూరం. న్యాయస్థానాలలో జరిగిన వాదనలను, గౌరవ న్యాయమూర్తి అనని మాటలను అన్నట్టుగా వక్రీకరిస్తూ ఈ అసత్య కథనాలను పత్రికలలో ప్రచురించడాన్ని ఖండిస్తున్నాము. వాస్తవాలను వక్రీకరిస్తూ, ఏయూ ప్రతిష్టకు భంగం కలిగించే విధంగా ఈ కథనాలు ఉన్నాయని మేము విశ్వసిస్తున్నాము. ఈ సందర్భంగా వాస్తవాలను తెలియజేయాలని ఈ బహిరంగ ఖండన మీకు పంపడం జరుగుతోంది. ఆంధ్రవిశ్వవిద్యాలయంలో గతంలో ఎప్పుడూ ఎటువంటి చెట్లను కొట్టడం, తొలగించడం వంటివి చేయలేదు. విద్యార్థుల హాస్టల్స్‌కు పక్కనే ఉన్న చెత్త, చెదారం, హానికారక మెక్కలు(ఎలర్జీ) కలిగించే తుప్పలు వంటివి మాత్రమే తొలగించడం జరిగింది. వీటిని వృక్షశాస్త్ర నిపుణులు, పరిశోధకులు గతంలోనే గుర్తించి తొలగించాలని సూచించారు. ఇదే ప్రాంతంలో సహజసిద్ధమై నీటి ప్రవాహాలు ఉన్నాయని చెప్పడంలో వాస్తవం లేదు. ఇక్కడ ఎటువంటి సహజ సిద్ధమైన నీటి ప్రవాహ కాలువలు లేవు. కేవలం హాస్టల్స్ నుంచి వచ్చే మురుగు, వ్యర్ధ జలాలు ఒక గుంతలో పేరుకుపోయి ఉండేవి. దీనిని పూడ్చాలని, హాస్టల్స్‌కు సరైన పారిశుధ్య వ్యవస్థ(డ్రైనేజీ)ను ఏర్పాటు చేసుకోవాలని గతంలో జీవీఎంసీ సైతం సూచించింది. ఈ మురుగు నీటి కుంట ఫలితంగా విద్యార్థులకు తరచూ జ్వరాలు వస్తున్నాయని ఏయూ వైద్య అధికారులకు సైతం గతంలో లేఖ రాసారు. గతంలో హుద్‌హుద్ సమయంలో కూలిన వృక్షాలను తొలగించడానికి అటవీ శాఖ నుంచి అనుమతులు తీసుకోవడం జరిగింది. కూలిన వృక్షాలను తొలగించడానికి అవసరమైన రుసుమును సైతం అటవీ శాఖకు చెల్లించి రశీదు పొందాము. కొత్తగా విశ్వవిద్యాలయం ప్రాంగణంలో ఎటువంటి వృక్షాలను తొలగించలేదు. విశ్వవిద్యాలయంలో గతంలో కూలిన పలు వృక్షాలను ఎంతో జాగ్రత్తగా అక్కడ నుంచి తరలించి, మరొక ప్రాంతంలో సురక్షితంగా నాటి, వాటి సంరక్షణ బాధ్యతలు సైతం ఏయూ చేపట్టింది. నేడు ఈ వృక్షాలు పూర్తిగా చిగురించి పునరుజ్జీవనం పొందడం జరిగింది. విశ్వవిద్యాలయంలో విద్యార్థులకు సంపూర్ణ భద్రత, ప్రశాంత వాతావరణం కల్పించడం వర్సిటీ బాధ్యత. ఇటువంటి సమయంలో విద్యార్థులు నివాసం ఉండే హాస్టల్స్ చేరువలో అసాంఘిక కార్యక్రమాలకు స్థావరంగా నిలచిన తుప్పలను మాత్రమే తొలగించి విద్యార్థులకు పూర్తిస్థాయిలో ప్రశాంత వాతావరణాన్ని కల్పించడం జరిగింది. వర్సిటీలో మెక్కలు నాటాలని న్యాయస్థానం సూచించిన మాట వాస్తవం. ఇప్పటికే వర్సిటీలో వివిధ ప్రాంతాలలో మెక్కలు నాటి సంరక్షిస్తున్న విధానం కూడా గౌరవ న్యాయమూర్తికి ఏయూ తరపున వివరించడం జరిగింది. మరికొన్ని మెక్కలు నాటాలని గౌరవ న్యాయమూర్తి సూచించడం, త్వరలో ప్రారంభం కానున్న వర్షాకాలం నేపథ్యంలో వర్సిటీ మైదానాల చుట్టూ మెక్కలను నాటే ప్రక్రియకు ప్రణాళికలు ఏయూ అధికారులు సిద్ధం చేసుకున్నారు. మెక్కను నాటడం, సంరక్షించడం బాధ్యతగా చేపట్టే కార్యక్రమాన్ని మరికొద్ది రోజుల్లో భారీ స్థాయిలో చేపడుతున్నాము. విశ్వవిద్యాలయంపై గౌరవ న్యాయమూర్తి ఆగ్రహం వ్యక్తం చేసారని, చెట్ల కొట్టవేతను తీవ్రంగా పరిగణించారని, చెట్ల కొట్టివేతపై ఆగ్రహం వ్యక్తం చేసారని...ఇలా ఆంధ్రవిశ్వ విద్యాల యం ప్రతిష్టను భంగపరచే విధంగా వార్తలు ప్రచురించడం విశ్వవిద్యా లయ అధికారులు, సిబ్బంది, విద్యా ర్థులను ఆవేదనకు గురిచేసాయి. ఇప్పటికైనా వాస్తవాలను గ్రహించి కథనాలు రాయాలని వర్సిటీ పరంగా కోరుతు న్నాము. ఇటు వంటి అసత్య, అసంబద్ధమైన కథనాలు ప్రచురిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాము.



**ఆచార్య వి.కృష్ణమోహన్**
**రిజిస్ట్రార్,**
**ఆంధ్రవిశ్వవిద్యాలయం**

## ఆదర్శ గ్రామప్రజల జీవనప్రమాణాలు మెరుగుపడాలి

### సంయుక్త కలెక్టర్ యం.నవీన్

శ్రీకాకుళం, : సంసద్ ఆదర్శ్ గ్రామ్ యోజన (SAGY ) పథకం ద్వారా ఆదర్శ గ్రామాల్లోని ప్రజల జీవన ప్రమాణాలు మరింత మెరుగుపడాలని, ఆ దిశగా అధికారులు కృషిచేయాలని సంయుక్త కలెక్టర్ యం.నవీన్ జిల్లా అధికారులకు పిలుపునిచ్చారు. సంసద్ ఆదర్శ్ గ్రామ్ యోజన పథకం ద్వారా జిల్లాలో ఎంపికకాబడిన ఆదర్శ గ్రామాలలో నిర్దిష్ట ప్రణాళికపై కలెక్టర్ కార్యాలయ సమావేశమందిరంలో జిల్లా స్థాయి సమావేశం సంయుక్త కలెక్టర్ అధ్యక్షతన శనివారం జరిగింది. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ (SAGY ) ముఖ్య లక్ష్యమైన ప్రజల జీవనప్రమాణాలను మరింత మెరుగుపరచి, ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు సంబంధిత అధికారులు చొరవ చూపాలన్నారు. ప్రజల ఆర్థిక, సామాజికాభివృద్ధి మరియు సుపరిపాలన దిశగా ప్రణాళికలను తీర్చిదిద్ది, ఎంపిక చేసిన గ్రామాలను , ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలని సూచించారు. ముఖ్యంగా ఎం.పి.డి.ఓలు, ఇ.ఓ.పి.ఆర్.డిలు , పంచాయతీ కార్యదర్శులు ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని, పార్లమెంటు సభ్యులచే ఎంపికచేయబడిన నాలుగు గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్ది అక్కడ ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరచాలని పేర్కొన్నారు. ఆదర్శ గ్రామాలుగా ఎంపికైన సోంపేట మండలం ఇసకలపాలెం, పలాస మండలం గురుదాసుపురం, కొత్తూరు మండలం కుద్దిగాం, శ్రీకాకుళం మండలం నైరా, పొందూరు మండలం తండ్యాం ప్రాంతాల్లో ఇప్పటికే తయారుకాబడిన గ్రామ అభివృద్ధి ప్రణాళికను సకాలంలో అమలుచేయాలన్నారు.

ఈ సమావేశంలో జిల్లా పరిషత్ ముఖ్యకార్యనిర్వహణాధికారి ఆర్.వెంకటరామన్, ముఖ్య ప్రణాళికాధికారి వి.యస్.యస్. లక్ష్మీప్రసన్న, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.బి.మీనాక్షి, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# న్యాయ వ్యవస్థ చట్టాలు చేయలేదు

వెంకయ్యనాయుడి వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. పార్లమెంట్, శాసనసభల్లో పదేపదే అంతరాయాలు ఏర్పడటంపైనా ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయ పార్టీలు తమ శాసనసభ్యులకు ప్రవర్తనా నియమావళిని రూపొందించాలని సూచించారు. శాసనసభలు, పార్లమెంట్‌లో వికృతంగా ప్రవర్తించడం, పేపర్లు చించివేయడం, మైకులు పగలగొట్టడం లాంటివి చేయకుండా చూసుకోవాలని కోరారు. "సభలో ప్రతిపక్షం ఉండకూడదని నేను చెప్పను. సభ్యులకు భిన్నాభిప్రాయాలు ఉండొచ్చు. వారి మధ్య విభేదాలు ఉండొచ్చు. వాటిని చర్చల ద్వారా పరిష్కరించుకోవాలి. వాస్తవానికి నిరసనలు, విభేదాలు, సమ్మతి–అసమ్మతి, వాదనలు ఇవన్నీ ప్రజాస్వామ్య లక్షణాలు" అని వెంకయ్యనాయుడు వ్యాఖ్యానించారు.

# జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమం విద్యార్థులకు వరం

రాష్ట్ర స్థాయికి 7 గురు విద్యార్థులు ఎంపిక అయినట్లు తెలిపినారు.

జిల్లా పరిషత్ చైర్పర్సన్ జె. సుభద్ర మాట్లాడుతూ ఈరోజు చాలా ఆనందమైన రోజు అని, ప్రతిభ కనబరిచిన విద్యార్థిని, విద్యార్థులను, వారి తల్లిదండ్రులను , ఉపాధ్యాయులను సత్కరించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు . తోటి విద్యార్థులు వీరిని ఆదర్శంగా తీసుకుని బాగా చదువుకోవాలని అన్నారు. మన ప్రభుత్వం విద్యార్థులకు మంచి విద్య అందించాలని ఎన్నో పథకాలను ప్రారంభించిందని, ఆయా పథకాలను ఉపయోగించుకుని విద్యార్థులు శ్రద్ధగా విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోరారు . ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు. నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి మాట్లాడుతూ ప్రభుత్వం విద్యకు ఎంతో ప్రాముఖ్యత కల్పిస్తుందని పేర్కొన్నారు. పాఠశాలలను నాడు – నేడు పథకం కింద అభివృద్ధి, సౌకర్యాలు కల్పించడం, జగనన్న కిట్ల పంపిణీ, ఆధునిక విద్యా విధానం అమలు వంటి చర్యలు చేపట్టారన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షిస్తున్నానన్నారు.

ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ జగనన్న ఆణిముత్యాలు చాలా గొప్ప కార్యక్రమమని, నాడు –నేడు పథకం ద్వారా గవర్నమెంట్ స్కూల్స్ ను కార్పొరేట్ స్కూల్స్ కు దీటుగా అన్ని అంశాలలో మెరుగుపరచినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విద్య కోసం కొన్ని వేల కోట్లు ఖర్చు పెడుతుందని, దీనివల్ల ఎంతోమంది విద్యార్థులు చదువుకోవడానికి వీలవుతుందని అన్నారు. కష్టపడితే ఏదైనా సాధ్యమని, అందుకు సంకల్పం కావాలని అన్నారు. ఉత్తమ ప్రతిభ చూపించిన విద్యార్థులందరికీ అభినందనలు తెలిపారు.

ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్య కోసం ఎన్నో సంస్కరణలను చేసిందని, దానికి ఉదాహరణ అమ్మఒడి, గోరుముద్ద, బైజుస్ యాప్, నాడు–నేడు పథకం కింద స్కూల్స్ నిర్మించడం, విద్యా కానుక, ఫీజు రీయింబర్స్మెంట్ వంటివి ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావడం చాలా గర్వంగా ఉందని, కార్పొరేట్ స్కూల్స్ లో ఉండే అన్ని వసతులు ఇప్పుడు ప్రభుత్వ పాఠశాలలో ఉన్నాయని దానికి నిదర్శనం ఈ విద్యార్థులేనని అన్నారు.

ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారిని చంద్రకళ మాట్లాడుతూ 2022 –23 లో 83% ఉత్తీర్ణత సాధించామని, రాష్ట్రంలో మూడో స్థానంలో మన జిల్లా ఉందని తెలిపారు. జిల్లా లో మొత్తం 39 మంది పాఠశాల, కళాశాల విద్యార్థినీ, విద్యార్థులకు నగదు బహుమతి, ప్రశంసా పత్రం తో బాటు మెడల్ కూడా బహుకరించడమైనదని తెలిపారు . మన జిల్లా నుండి రాష్ట్ర స్థాయి లో పాల్గొను 07 విద్యార్థులకు 1,00,000/-, 50,000/-, 30,000/- చొప్పున నగదు బహుమతిని ఈ నెల 20వ తేదీ న విజయవాడలో ముఖ్యమంత్రి చేతుల మీదుగా అందచేయబడునని తెలియజేసారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రజా ప్రతినిధులతో కలిసి అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను విద్యాశాఖ ఆధ్వర్యంలో ఆణిముత్యాలు పేరిట సన్మానం చేశారు. పదో తరగతిలో మొదటి, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన ముగ్గురు విద్యార్థులు, ఇంటర్లో గ్రూపుల వారీగా ప్రతిభకన బరిచి విద్యార్థులను ఆణిముత్యాలుగా గుర్తించి, నగదు బహుమతులు, జ్ఞాపికలు అందజేశారు. విద్యార్థులతో పాటు తల్లి,తండ్రులను, ప్రధానోపాధ్యాయులను శాలువాలతో జిల్లా కలెక్టర్, ప్రజా ప్రతినిధులు సత్కరించారు.

ఈ కార్యక్రమంలో గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, ఫిషరీస్ చైర్మన్ కోలా గురువులు, నెడ్ క్యాప్ చైర్మన్ కేకే రాజు, డీసీబీ చైర్ పర్సన్ పల్లా చిన తల్లి, క్రిస్టియన్ మైనార్టీ చైర్మన్ జాన్ వెస్లీ, బాలల హక్కు కమిషన్ మెంబర్ గుండు సీతారాం, సమగ్ర శిక్ష ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసరావు, 39 వ వార్డు కార్పొరేటర్ మహమ్మద్ సాదిక్ , కనకమహాలక్ష్మి టెంపుల్ చైర్పర్సన్ కొల్లి సింహాచలం,విద్యార్థిని, విద్యార్థులు , తల్లిదండ్రులు , ఉపాధ్యాయులు , అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## టెక్నాలజీ ద్వారా సమాజంలో

# సమూల మార్పులు

సృష్టిస్తుందని పేర్కొన్నారు. ఇలాంటి టెక్నాలజీ వల్ల కొన్ని సమస్యలు ఉన్నాయని వాటిని దూరంగా పెట్టలేమన్న చంద్రబాబు.. వాటిని నిలువరించే ప్రయత్నం చేసినా అది ఫలించదన్నారు. పాలసీల ద్వారా లబ్ధిపొందిన వర్గాలు, ప్రజలు సమాజానికి తిరిగి ఇవ్వడంలో భాగస్వాములు కావాలని తెలిపారు. కానీ, ఎందుకో లబ్ధిపొందిన ఆయా వర్గాలు ఆమేర చొరవచూపడం లేదన్నారు.

డిజిటల్ కరెన్సీ రావాలి...

డిజిటల్ కరెన్సీ రావాలనేది తన బలమైన కోరిక అని చంద్రబాబు తెలిపారు. పెద్ద నోట్లను రద్దు చేయడం ద్వారా మనీలాండరింగ్, బ్లాక్ మనీ సహా అన్నింటికీ చెక్ పడుతుందన్నారు. అప్పుడు ప్రభుత్వాల ఆదాయాలు పెరిగి.. తద్వారా పేద ప్రజలపై ప్రభుత్వాలు పెద్ద ఎత్తున డబ్బు ఖర్చు పెట్టవచ్చన్నారు. సమర్థ నాయకత్వంతోనే కుటుంబంలోనైనా, రాష్ట్రంలో అయినా, దేశంలోనైనా మార్పు వస్తుందన్నారు. రాజకీయాల్లోకి మంచి వ్యక్తులు రావాలని, అన్ని వర్గాల ప్రజలు ఓటింగ్‌కు రావాలని కోరారు. పూర్ టు రిచ్ అనేది తన మనసుకు దగ్గరైన కార్యక్రమం అని పేర్కొన్నారు. గతంలో పబ్లిక్ ప్రైవేటు పార్ట్‌నర్‌షిప్ ఉందని, ఇప్పుడు పీపుల్ పబ్లిక్ ప్రైవేటు పార్ట్‌నర్‌షిప్ రావాలన్నారు. సంపద సృష్టే కాకుండా దాన్ని అన్ని వర్గాలకు పంచేలా పాలసీలు ఉండాలని, తద్వారా పేదలు ధనికులుగా మారుతారన్నారు.

# ఏపీ ప్రజలకు తీపికబురు..

గాలులు వీస్తాయని వివరించారు. కాగా రాష్ట్రంలో కొన్నాళ్లుగా ఉష్ణోగ్రతలు నిప్పుల కుంపటిని తలపిస్తున్నాయి. నైరుతి రుతుపవనాలు ప్రవేశించినా ఇంకా భగ్గుమంటూనే ఉన్నాయి. ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పట్టి వర్షాలు కురవాల్సిన తరుణంలో మరింతగా సెగలు కక్కుతున్నాయి. సాధారణం కంటే 6 నుంచి 10 డిగ్రీలు అధికంగా నమోదవుతూ దడ పుట్టిస్తున్నాయి. ఇలా మూడు వారాలుగా తీవ్ర వడగాడ్పులు వీయని రోజు లేదు. ఏరోజుకారోజే ఉష్ణతాపం తగ్గుతుంది.. ఇక వాతావరణం చల్లబడుతుంది అని ఆశించిన వారికి ఆశాభంగమే అవుతోంది. ఇప్పటికే రాష్ట్రంలో పలుచోట్ల 45 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. శుక్రవారం అవి మరింత తీవ్రరూపం దాల్చి ఏకంగా 47 డిగ్రీలకు చేరువగా రికార్డయ్యాయి. ఈ వేసవి సీజనులో తొలిసారిగా కాకినాడ జిల్లా సామర్లకోటలో 46.8, తునిలో 46.4 (ఇది సాధారణంకంటే 10.5 డిగ్రీలు అధికం) డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రత నమోదైంది. ఇంకా తూర్పు గోదావరి, ప్రకాశం, విజయనగరం, తిరుపతి, ఎన్టీఆర్, పార్వతీపురం మన్యం, అనకాపల్లి, ఏలూరు, బీఆర్ అంబేద్కర్ కోనసీమ, పల్నాడు, విశాఖపట్నం తదితర జిల్లాల్లో 45–46 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలతో తీవ్ర వడగాడ్పులు ప్రభావం చూపాయి. శుక్రవారం రాష్ట్రంలో 370 మండలాల్లో తీవ్ర వడగాడ్పులు, 132 మండలాల్లో వడగాడ్పులు వీచాయి.

నేడు 264 మండలాల్లో తీవ్ర వడగాడ్పులు

రాష్ట్రంలో మరో మూడు, నాలుగు రోజులు సెగలు కొనసాగనున్నాయి. శనివారం బాపట్ల, కృష్ణా, పశ్చిమ గోదావరి, కోనసీమ, విశాఖపట్నం జిల్లాల్లోని 264 మండలాల్లో తీవ్ర వడగాడ్పులు, 214 మండలాల్లో వడగాడ్పులు, ఆదివారం 42 మండలాల్లో తీవ్ర వడగాడ్పులు, 203 మండలాల్లో వడగాడ్పులు వీచే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది.

# అంగన్వాడీ సేవలు సంతృప్తికరం



నర్సీపట్నం, విజయభాను న్యూస్ : అంగన్వాడి సేవలు సంతృప్తికరంగా ఉన్నాయని, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి, గొలుగొండ మండల ప్రత్యేక అధికారి డి మోహన్ రావు అన్నారు. శనివారం మండలంలోని కొమిర పంచాయతీలో పర్యటించారు. హౌసింగ్ లేఔట్ ను చూసిన ఆయన అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అప్పటికే అక్కడ ఉన్న తల్లులను చూసి సంతోషాన్ని వ్యక్తం చేశారు.

అంగన్వాడీ సేవలు పై వారిని అడిగి తెలుసుకున్నారు. పౌష్టికా హారం పై ప్రశ్నించారు. కేంద్ర పని తీరును బట్టి ఆయన సంతృప్తి వ్యక్త పరిచారు. అనంతరం గ్రామ పంచాయితీ సర్పంచ్ రాజబాబు, ఈవోపీ ఆర్డి రఘురాంతో కలిపి గ్రామంలో పర్యటించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అప్పారావు, సచి వాలయ సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ దోనికి బీసీ సంఘాల సన్మానం



కాకినాడ, విజయభాను న్యూస్ : కాకినాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా ఎన్నికైన వైయస్సార్సీపి 18వ డివిజన్ ఇంచార్జ్ ధోని చిట్టిబాబును శనివారం రాష్ట్రంలోని వివిధ బిసి సంఘాల నాయకుల చేతుల మీదుగా మల్లాడి రామారావు మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆఫీసులో ఘనంగా సత్కరిం చారు. ఈ కార్యక్రమంలో మల్లాడి రామారావు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మల్లాడి రాజేంద్రప్రసాద్, జాతీయ బీసీ ప్రజా సంక్షేమ సంఘం అధ్యక్షులు గూడూరి వెంకటేశ్వరరావు, మత్స్యకార పరిరక్షణ సమితి అధ్యక్షులు ప్రెసింగి ఆదినారాయణ, ఆంధ్రప్రదేశ్ బిసి ఫెడరేషన్ సమన్వయకర్త పప్పు దుర్గా రమేష్, బహుజన యునైటెడ్ ఫ్రంట్ అధ్యక్షులు చొల్లంగి వేణుగోపాల్, 93 బీసీ కులాల ఐక్యవేదిక అధ్యక్షులు మాకిరెడ్డి భాస్కర గణేష్, ధన్వంతరి నాయి బ్రాహ్మణ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు సుందరపల్లి వివిఎస్ గోపాలకృష్ణ, తూరంగి మాజీ సర్పంచి బలగం ప్రసన్నకుమార్, మత్స్యకార నాయకులు పెనుపోతు తాతారావు, మాజీ కార్పొరేటర్ కామాడి దశరథ్, విశ్వ బ్రాహ్మణ సంఘం నాయకులు ఆవుపాటి ఉమాశంకర్, పెరిక సంఘం అధ్యక్షులు వనపర్తి బద్రి, బీసీ నాయకులు ఎవిడి మెంటారావు, అగ్నికుల క్షత్రియ యూత్ నాయకులు మల్లాడి రాజు, బిజెపి నాయకులు కొక్కిలగడ్డ గంగరాజు, శేరు వీరబాబు తదితరులు హాజరయ్యారు.

## పంచాయతీ కార్యదర్శులు గ్రామ సచివాలయ సిబ్బంది కి శిక్షణ సమావేశం



భీమునిపట్నం, విజయభాను న్యూస్ స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శనివారం పంచాయతీ కార్యదర్శులు గ్రామ సచివాలయ సిబ్బంది కి శిక్షణ సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో తహసిల్దార్ కె వేణుగోపాల్ మండల అభివృద్ధి అధికారి వెంకటరమణ యు ఆర్ డి జి అప్పలరాజు కార్యదర్శి పాల్గొన్నారు .జగనన్న సురక్ష ప్రోగ్రాం కింద పట్టణ మరియు గ్రామీణ పేద లబ్ధిదారులు అరుపు లేని వారు సంక్షేమ పథకములకు దూరం కాకూడదని ఈనెల 23 వ తారీఖున ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రారంభోత్సవం చేస్తున్నారు. ఈ నెల 23 నుంచి 30 వరకు డోర్ టు డోర్ సర్వే చేపట్టి అర్హులేని లబ్ధిదారులు దరఖాస్తులను మండల కమిటీల పర్యవేక్షణలో పరిశీలించి సత్వర న్యాయం చేయుటకు ఆదేశములు ఇవ్వడం జరిగిందని... సదరు ప్రభుత్వ ఆవేశం మేరకు భీమునిపట్నం మండలంలోని 13 సచివాలయాల్లో తొమ్మిది సచివాలయం లకు మండల పరిషత్ అభివృద్ధి అధికారి వారి పర్యవేక్షణలోను మరియు మిగిలిన నాలుగు సచివాలయమునకు తహసిల్దార్ వారి పరిరక్షణలోనూ కమిటీ వేయడం జరిగింది.

సదరు కమిటీలు సచివాలయం పరిధిలో ఏర్పడిన గ్రామ పరిధి కమిటీల ద్వారా సేకరించిన దరఖాస్తులను పరిశీలించి అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకములు అందించుటకు చర్యలు తీసుకోనబడతాయని అధికారులు తెలిపారు.

## జగనన్న విద్యా కానుక కిట్లను పంపిణీ చేసిన సర్పంచ్ చింతకాయల



పరవాడ, విజయభాను న్యూస్ : పరవాడ మండలం ముత్యాలమ్మ పాలెం గ్రామ పంచాయతీ ముత్యాలమ్మపాలెం లో మండల పరిషత్ ప్రాథిమిక పాఠశాలలో పాఠ్య పుస్తకాలు 1 వ తరగతి నుండి 5 వ తరగతి పుస్తకాలు పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ చింతకాయల సూజాత ముత్యాలు చేతుల మీదుగా ప్రారంభించి జగనన్న విద్యా కానుక, కిట్లు లను పంపిన చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ చింతకాయల సుజాత ముత్యాల మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాల నడుస్తున్నాయని అన్నారు.. ఇంతటి చక్కటి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డికి ప్రతి ఒక్క విద్యార్థి యొక్క తల్లిదండ్రులు రుణపడి ఉంటారని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.. ఈ కార్యక్రమం లో మండల కోఆప్షన్ సభ్యులు మైలపల్లి అప్పన్న,అంగనవాడీ టీచర్, ముత్యాలరాణి పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థుల తల్లదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## గొన్న కళాశాల ఎక్సర్ తో పరస్పర అంగీకార పత్రము



పరవాడ, విజయభాను న్యూస్ : స్థానిక గొన్న కళాశాల ఎక్సర్ సొల్యూషన్స్ తో ఎం ఓ యు (మెమోరాండం అఫ్ అండర్స్టాండింగ్ ) కుదుర్చుకుంది. ఈ వోపందం ప్రకారం ఎక్సర్ గొన్న కళాశాల లో స్టూడెంట్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్, ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్, మరియు స్టూడెంట్ ఇంటర్న్షిప్ ఆన్ డిఫరెంట్ ఎమర్జింగ్ సాఫ్ట్వేర్ టెక్నాలజీస్ వంటి సేవలు నిర్వహించనుంది. ఈ ఎం ఓ యు గురించి మాట్లాడుతూ గొన్న కళాశాల సెక్రెటరీ గొన్న హెంచంద్ నాయుడు గిట్స్ కళాశాల ఎక్సర్ తో ఓపంధం కుదుర్చుకోవడం ఆనందంగా వుందని తెలియజేశారు. ఈ ఓపందం విద్యార్థుల వుజ్వల భవిష్యత్తు కొరకు మరియు ఉపాధ్యాయుల వృత్తి అభివృద్ధి కోసం చేస్తున్నామని తెలిపారు. విద్యార్థుల మరియు ఉపాధ్యాయుల ఉన్నత భవిష్యత్తు కొరకు కళాశాల కృషి చేస్తుందని తెలియజేశారు.

# జగనన్న సురక్ష శిబిరాలు విజయవంతంచేయాలి



అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న ప్రత్యేకాధికారి.

రాజాం (విజయభాను న్యూస్) : ఈనెల 23 న ప్రారంభం కానున్న జగనన్న సురక్ష శిబి రాలు విజయ వంతంచేయాలని మండలపరిషత్ ప్రత్యేకాధికారి సుధాకర్ అధికారులకు సూచించారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ప్రజలకు మరింత చేరువయ్యేందుకు.. ప్రజా సమస్యలకు మరింత నాణ్యమైన పరిష్కారం చూపేం దుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 23వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా జగనన్న సురక్ష పేరుతో ప్రత్యేక కార్యక్రమం చేపడుతుందని దానిలో భాగంగా మండలంలో కూడా ఆ రోజు నుంచి ప్రత్యేక శిబిరాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమ నిర్వహణకు సంబంధించిన విధి విధానాలను వివరించారు. ప్రతి ఒక్కరూ సరైన ప్రవర్తనా నియమావళి పాటిస్తూ ప్రజలకు మరింత చేరువయ్యేలా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. జూలై 1 నుంచి మండలంలోని అన్ని సచివాలయాల పరిధిలో ప్రారంభమయ్యే జగనన్న సురక్ష కార్యక్రమంలో అందరూ భాగస్వామ్యం కావాలని విజ్ఞప్తి చేశారు.ప్రజా సమస్యలను ముందుగానే గుర్తించి శిబిరం రోజు వాటికి సరైన పరిష్కారం చూపుతూ సంబంధిత ధృవ పత్రాలు మంజూరు చేయాలని సూచించారు. దీనికి గాను ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకొని తొమ్మిది రకాల సేవలను మిషన్ మోడ్లో ప్రజలకు అందించాలని పేర్కొన్నారు. ముందురోజు సాయంత్రం నాటికి గ్రామ, వార్డు సచివాలయ పోర్టల్లో రిజిస్టర్ చేసు కోవాలని సూచించారు.

వాలంటీర్లు ఇంటింటికీ తిరిగి కార్యక్రమ షెడ్యూల్లో పేర్కొన్న తొమ్మిది రకాల సేవలకు సంబంధించిన అంశాలను గుర్తించి శిబిరం నిర్వహించే రోజున వాటికి పరిష్కారం చూపాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శంకరరావు, తహశీల్దార్ కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

## జి వి ఎం సి భీమిలి జోన్ కమిషనర్ కి పారిశుద్ధ్య కార్మికులు సమ్మె నోటీస్



భీమునిపట్నం, విజయభాను న్యూస్ : కార్మికుల న్యాయమైన డిమాండ్లను జి ఎం సి యాజ మాన్యం మినిట్స్ లో అమల చేయిని కారణంగా ఈ నెల 19 నుండి నిరవధిక సమ్మెలోకి వెళుతున్నామని అందుకు తమ మద్దతు ఇవ్వాలని కోరుతూ జివిఎంసి భీమిలి జోన్ కమీషనర్ బొడ్డేపల్లి రాము కు పారిశుద్ధ్యకార్మికులు సిఐటియు నాయకులు ఆర్.ఎస్.ఎన్ మూర్తి ఆధ్వర్యంలో సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవీఎంసీ 2008 ప్రకారం కార్మికులు వృత్తి రీత్యా అనారోగ్యం పాలై చనిపోయిన లేదా రిటైర్ అయిన సిక్ అయినా వారసత్వం పోస్టులు ఇవ్వడం జరుగుతున్నది కానీ నేటికీ గత రెండు సంవత్సరములుగా పేర్కుపోయిన డెత్ సిక్ దీర్ఘకాలిక అనారోగ్య కార్మికుల బిడ్డలకు 482 పోస్టులను స్మ్రూట్లీ ని అయినా సరే వారి బిడ్డలను తీసుకోకుండా 300 మందిని టెంపరరీ పేరుతో తీసుకోవట్లేదనీ చెప్పారు. కార్మికుల పోస్టులు కార్మికులకు ఇవ్వాలని అడగడం నేరమా, ప్రభుత్వం ఉత్తర్వులు నెంబర్ ఏడు ప్రకారం నీటి సరఫరా విభాగంలోని వాల్వ ఆపరేటర్లు హెల్పర్లు రైవాడ కెనాల్ కార్మికులు ఒక్క రూపాయి కూడా జీతం పెరగలేదనీ కావున జీవో 7 ప్రకారం సెమీస్కిల్ వేతనం, రాష్ట్ర ప్రభుత్వ గెజిట్ నోటిఫికేషన్ ప్రకారం చెల్లించుట అనటం నేరమా అన్నారు. జీవో ఎంఎల్ నెంబర్ 136 ప్రకారం భవిష్యత్తులో కాంట్రాక్టర్లు ఉండరని, దోపిడీ ఉండదని ఆప్కాస్ తెచ్చిన ప్రభుత్వం క్లాప్ వాహనాలకు కాంట్రాక్టు ఇవ్వడం కి విరుద్ధం కాదా ఎమ్మెస్ ఎఫ్ కార్మికులకు 18500 చెల్లిస్తూ అదే తరహాలో పనిచేస్తున్న క్లాప్ వాహన డ్రైవర్లకు 12,500 కాంట్రాక్టు చెల్లించడాన్ని తప్పు బడుతూ జాయింట్ లేబర్ కమిషనర్ వివక్షత చూపకుండా డ్రైవర్లకు 18500 చెల్లించాలని అన్నారు.

## లోకేష్ పాదయాత్ర చరిత్రలో ఓ మైలురాయి : మాజీ మంత్రి కోండ్రు



రాజాం, విజయభాను న్యూస్ : ఉమ్మడి నెల్లూరు జిల్లా వెంకటగిరి అసెంబ్లీ నియోజకవర్గంలో నారా లోకేష్ యువగళం పాదయాత్ర 129వ రోజు చెయ్యటం పట్ల మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాజాం నియోజకవర్గం ఇన్చార్జి కోండ్రు మురళీమోహన్ లోకేష్ ను అభినందిస్తూ పత్రికా ప్రకటన విడుదల చేశారు,మండుటెండను సైతం లెక్కచెయ్యకుండా లోకేష్ పాదయాత్ర చేస్తూ అలుపెరుగని పాదయాత్రకు ప్రజలు లోకేష్ కు మంగళ హారతులు పడుతున్నారన్నారు,వృద్ధులు, రైతులు,మహిళలు నిరుద్యోగులు సమస్యలు తెలుసుకుంటూ వారిచ్చే వినతులు స్వీకరిస్తూ పాదయాత్ర చెయ్యడం గర్వించదగ్గ విషయం అని కోండ్రు అన్నారు,యువగళం పాదయాత్ర తో వైసీపీ ప్రభుత్వంకు దడపుట్టిందన్నారు. 129 రోజు నిర్వహిస్తున్న ఈ పాదయాత్రలో 45 అసెంబ్లీ నియోజకవర్గాలు,110 మండలాలు, 955 గ్రామాల మీదుగా 1640 కి.మీ.పైగా పాదయాత్ర పూర్తి చేస్తూ నిర్విరామంగా సుమారు 20లక్షల మంది పైగా ప్రజలు భాగస్వామ్యంతో పాదయాత్ర కొనసాగిస్తూ ప్రజల మన్ననలను పొందుతున్న లోకేష్ పాదయాత్ర చరిత్రలో ఒక మైలురాయిగా నిలుస్తుందన్నారు,వైసీపీ సైకోలు ఎన్ని అడ్డంకులు సృష్టించడానికి ప్రత్నించినా యువగళం పాదయాత్ర కొనసాగిస్తూ గడ్డు పరిస్థితులనైనా ఎదురొడ్డి నిలబడడం పట్ల లోకేష్ ను కోండ్రు అభినందించారు, ఈ వైసీపీ ప్రభుత్వం పాలనలో రాష్ట్రం మరో ముప్పై ఏళ్ళు వెనక్కు వెళ్లిందన్నారు,.గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు రోడ్లు అస్తవ్యస్తం అయినా కనీసం ప్రభుత్వం మరమ్మత్తులు చెయ్యలేని దుస్థితిలో ఉందన్నారు, పదిలక్షల కొట్లకు పైగా అప్పుల ఊబిలో ముంచిన సీఎం జగన్ మోహన్ రెడ్డికి కి రాబోయే రోజుల్లో ప్రజలు గట్టిగా బుద్ధి చెపుతారన్నారు, వైసీపీ ప్రభుత్వం నాలుగేళ్ల పాలనలో నిరుద్యోగ యువతీ యువకులు ఉపాధి లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు,లోకేష్ పాదయాత్ర తో రాష్ట్రానికి రాబోయే రోజుల్లో ఉజ్వల భవిష్యత్తు ఉందని 2024లో తెలుగుదేశం పార్టీ జెండా ఎగురవేసి పార్టీకి పూర్వ వైభవం వస్తుందని చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి సంక్షేమం అని కోండ్రు అన్నారు.

## జగనన్న విద్యాకానుక విద్యార్థులకు ఒక వరం

### వైసీపీ సీఈసీ సభ్యులు పైలా



పరవాడ (విజయభాను న్యూస్) : పరవాడ గ్రామంలో బి.సి కాలనీ లో మండల పరిషత్ ప్రాధిమిక పాఠశాలలో పాఠ్య పుస్తకాలు 1 వ తరగతి నుండి 5 వ తరగతి పుస్తకాలు పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర సీ ఈ సీ సభ్యులు పైల శ్రీనివాసరావు చేతుల మీదుగా ప్రారంభించి, కిట్ల పంపిన చేశారు. ఈ సందర్భంగా పైల శ్రీనివాసరావు మాట్లాడుతూ దేశ చరిత్రలోనే ప్రప్రథమంగా కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దేందుకు అమ్మఒడి,నాడు-నేడు ,జగనన్న గోరుముద్ద, వసతి దీవెన తదితర పథకాల ద్వారా గౌరవ ముఖ్యమంత్రి వర్యులు వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు, అందులో భాగంగానే విద్యార్థుల కోసం మన ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కార్యక్రమం జగనన్న విద్య కానుకఅని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో పరవాడ సర్పంచ్ సిరిపురపు అప్పల నాయుడు , పెద్ద చెరువు రైతు సంఘం అధ్యక్షులు రెడ్డి శ్రీనివాసరావు, వై.సి.పి నాయకులు 3వ వార్డు సభ్యులు పైలా హరీష్,పైలా టి.వి అప్పారావు, వర్రీ హరి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# విజయభాను

## సంపాదకీయం

### పర్యా' హననం .. పర్యవసానం

మనం బతకటానికి ఏవేవీ ముఖ్యమైన అవసరమో – అవన్నీ ప్రకృతిలో ఉచితంగా, ధారాళంగా లభిస్తాయి. యథేచ్ఛగా వాడేస్తూ, వాటి ప్రాధాన్యాన్ని మనం అంతగా గుర్తించం. ఏవేవీ మనకు అంతగా అవసరం కాదో వాటి గురించి ఎక్కువ తాపత్రయపడతాం, ఈ అవగాహనలో ఉన్న లోపం కారణంగానే ప్రకృతిని మనం సరిగ్గా పట్టించుకోవటం లేదు. ఆధునిక జీవితం మొదలైన దగ్గర నుంచి ఈ అగాథం మరింత పెరిగింది. అర్థం చేసుకోవటానికి ఆలస్యమైనకొద్దీ అది ప్రమాదకరంగా పరిణమిస్తోంది. కాలగతులు మారిపోతున్నాయి. తీవ్రమైన ఎండలు.. భయంకరమైన చలిగాలులు వెంటాడుతున్నాయి. మంచుతుపాన్లు ముంచుకొస్తున్నాయి. ధ్రువప్రాంతాలు కరిగిపోతున్నాయి. సముద్ర మట్టాలు పెరుగుతున్నాయి. ఊహించని ఉత్పాతాలు ఆకస్మికంగా తలెత్తుతున్నాయి. గుర్తించేలోపునే విలయ విధ్వంసం సృష్టించి పోతున్నాయి. ప్రకృతిలో మనిషికి ఉన్న బలం, తెలివీ మరే జీవికీ లేవు. యుక్తితో కూడిన శక్తి ముందు ఎంతటి మహా శక్తి అయినా తల వొంచాల్సిందే! ఐదారడుగుల మనిషి ముందు అలాగే వొంచింది ప్రకృతిలోని సమస్తం. ఎలా ఆడిస్తే అలా ఆడాయి జంతువులు. అధిరోహిస్తే అణిగి ఉన్నాయి పర్వతాలు. తవ్వేకొద్దీ దారిచ్చాయి గనులూ, వనులూ. వెతికేకొద్దీ బతకనిచ్చాయి సముద్ర జలాలు. అన్వేషించే కొద్దీ అర్థమయ్యాయి ఆకాశ రహస్యాలు. పట్టణాలు, నగరాలు, మహా నగరాలు నిర్మితమయ్యాయి. నదుల మీద ఆనకట్టలు, పర్వతాల మధ్య ఇనప వంతెనలు, కొండల మధ్య కొంగొత్త నగరాలు, గమ్యాల మధ్య అతివేగ వాహనాలూ, క్షణక్షణ కాలంలోనే సమాచార విస్ఫోటాలు... విలసిల్లాయి, విస్తరించాయి. ఆధునిక జీవితం, అత్యద్భుత శాస్త్ర సాంకేతిక సామర్థ్యం ... అని అనుకుంటుండగానే– వెనక నుంచి ప్రమాద ఘంటికలు వినిపిస్తున్నాయి.

ఎండలు తీవ్రం...వానల పెడముఖం.. అకాల వరదల ఉధృతం.. సునామీల బీభత్సం... పెనుగాలుల భయానకం.. తాగునీరు కాలుష్యం.. సాగునీరూ విషతుల్యం.. రుతువులు గతి తప్పి.. రుతు ధర్మాలు వికటించి .. ఎప్పుడు ఏమి జరుగుతుందో తెలియని దారుణ స్థితి! ఇలాంటి ప్రకృతి ప్రకోపాలు అనేకం చవిచూశాక– ఓసారి వెనక్కి తిరిగి చూస్తే– ఇదంతా మానవ స్వార్థం విచక్షణా రహితంగా ప్రకృతిపై సాగిస్తున్న అత్యాచారపు పర్యవసానం అని అర్థమవుతోంది. కార్పొరేట్ శక్తుల విపరీత లాభాల విజృంభణ ఫలితమని తెలుసొస్తోంది.

మన వెనకటి తరాల జనం ప్రకృతిని ఆరాధించారు. దానిని ఆధారంగా చేసుకున్నారు తప్ప అధ్వానంగా, అత్యాశాపూరితంగా వ్యవహరించలేదు. ఇప్పటికీ కొండల్లో నివసించే వారు అంతే జాగ్రత్తగా ఉంటారు. వంట చెరకుగా ఎండిన చెట్లనే నరుకుతారు. పచ్చని చెట్లను నరకటం తప్పుగా భావిస్తారు. లాభాలను సంపాదించే స్వార్థపరుల కన్ను అడవిపై పడినప్పటినుంచే – అటవీ విధ్వంసం ప్రారంభమైంది. ఏ దేశంలోనైనా ప్రకృతి సమతుల్యంగా ఉండాలంటే– అటవీప్రాంతం 33 శాతం ఉండాలి. మనదేశంలో ఇప్పుడు 21.54 శాతమే ఉంది. అత్యల్పంగా ఉన్నది గుజరాత్‌లో 7.5 శాతమైతే, హర్యానాలో 4 శాతమే! మన రాష్ట్రంలో అడవులు జాతీయ సగటు కన్నా తక్కువ (17.27 శాతం). ఈ లెక్కలను బట్టే మన బాధ్యత కూడా ఉంటుంది.

దాదాపు 400 ఏళ్ల క్రితం అమెరికా, యూరప్ దేశాల్లో పారిశ్రామిక విప్లవం ప్రారంభమైంది. ఈ భూమిని కాలుష్యమయం చేయటంలో, కర్బన ఉద్గారాలతో పర్యావరణానికి హాని చేయడంలో వారి పాత్ర అప్పటినుంచీ ఉంది. భూమ్మీద ఉష్ణోగ్రతలు ఇంతగా పెరగటంలో సంపన్న దేశాలదే పెద్ద పాత్ర. తరువాతి కాలంలో ఆ దేశాలు కాలుష్యాన్ని వెదజల్లే యంత్రాలను, వాటి పరిజ్ఞానాన్ని మన లాంటి తృతీయ ప్రపంచ దేశాలకు ఎగుమతి చేశాయి. తాము ఇప్పుడు తక్కువ కాలుష్యం సృష్టించే యంత్ర పరిజ్ఞానం వినియోగిస్తున్నాయి. అయినంత మాత్రాన ఇప్పటిదాకా సాగిన విధ్వంసానికి బాధ్యత వహించనంటే కుదురుతుందా? తొలినుంచీ ఎవరు ఎంత కారణమైతే అంత బాధ్యత వహించటం న్యాయం. అందుచేత పర్యావరణ పరిరక్షణకు ఎక్కువ నిధులు ఇవ్వాల్సిన బాధ్యత సంపన్న దేశాలదే!

## పేద కుటుంబాల తలరాతలు మార్చేది విద్య

రాష్ట్ర శాసనసభాపతి తమ్మినేని సీతారాం వెల్లడి



శ్రీకాకుళం, : పేద కుటుంబాల తలరాతలు మార్చేది విద్యేనని, అటువంటి విద్యకు పేదరికం అడ్డంకి కారాదని రాష్ట్ర శాసనసభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. విద్యార్థుల్లోని ప్రతిభను మరింత విస్తరించేందుకు ఆణిముత్యాల్లాంటి విద్యార్థులకు జగనన్న ఆణిముత్యాల పేరిట నగదు ప్రోత్సాహకం అందిస్తున్నట్లు వివరించారు.విద్యార్థుల ఉన్నత విద్యకు ఈ ప్రోత్సాహకం ఒక భరోసా లాంటిదని తెలిపారు. ఎస్.ఎస్.సి మరియు ఇంటర్ లో అత్యుత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులకు జగనన్న ఆణిముత్యాలు పేరిట స్టేట్ బ్రిలియన్స్ అవార్డుల కార్యక్రమం విద్యా శాఖ ఆధ్వర్యంలో స్థానిక డా.బి.ఆర్.అంబేద్కర్ కళావేదిక నందు శనివారం జరిగింది. ఈ కార్యక్రమానికి సభాపతి ముఖ్య అతిథిగా పాల్గొని సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలను వేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రమాణం స్వీకారం చేసిన రోజునే పేదరికంలేని ఆంధ్ర రాష్ట్రాన్ని నిర్మిస్తామని హామీ ఇచ్చారని, అందుకు ఆయన ఎంచుకున్న రంగం విద్యారంగమని గుర్తుచేశారు.విద్య,వైద్యం, సంక్షేమం, అభివృద్ధికి పేదరికం అడ్డుకారాదని నమ్మి విద్య, వైద్యారంగాలకు అధిక ప్రాధాన్యతను ఇస్తూ అనేక విప్లవాత్మక మార్పులకు సిఎం శ్రీకారం చుట్టారని సభాపతి కొనియాడారు. సమాజాన్ని ముందుకు నడిపించాలనే తపనతో ఇదంతా చేస్తున్నారని, నేటి పోటీ ప్రపంచంలో మన విద్యార్థులు కూడా పోటీపడి, ప్రపంచ విజ్ఞాన వేదికపై ఆంధ్ర రాష్ట్రవిద్యార్థులు బావుటా ఎగురవేయాలనేది రాష్ట్ర ముఖ్యమంత్రి తాపత్రయమన్నారు. దానిలో భాగంగానే మన బడి – నాడు నేడు, అమ్మఒడి, విద్యాకానుక, విద్యాదీవెన, వసతిదీవెన,గోరుముద్ద వంటి పలు కార్యక్రమాలను అమలుచేస్తున్న సంగతిని వివరించారు. నాడు–నేడు కార్యక్రమం ద్వారా పాఠశాలల రూపురేఖలు మార్చి కార్పొరేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చి దిద్దిన సంగతిని గుర్తుచేశారు. విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలంటే ఆంగ్ల మాధ్యమం అవసరమని గుర్తించి, తల్లితండ్రుల కోరిక మేరకు ఇంగ్లీష్ మీడియంను అమల్లోకి తెచ్చారని, ఇతర విద్యార్థులతో పోటీపడేలా సి.బి.ఎస్.సి సిలబస్ అందుబాటులోకి తెచ్చామన్నారు. ప్రభుత్వం తెచ్చిన ఈ మార్పులతో ఆణిముత్యాల అవార్డులకు ఎంపికైన విద్యార్థులే నిదర్శనమని, పది,ఇంటర్ పరీక్షలలో రాష్ట్ర ప్రథమ స్థానం సాధించడం జిల్లాకే గర్వకారణమన్నారు. పది,ఇంటర్ పరీక్షలలో ప్రథమ, ద్వితీయ,తృతీయ స్థానాలకు ఎంపికైన విద్యార్థులకు, ప్రోత్సహించిన తల్లితండ్రులకు, ఉపాధ్యాయులకు సభాపతి శుభాకాంక్షలు తెలిపారు. మన విద్యారంగంలో తెచ్చిన మార్పులు ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచాయని కితాబిచ్చారు. సిఎం తెచ్చిన ఈ మార్పులతో విద్యార్థులు దేశంలోనే గొప్ప వ్యక్తులుగా ఎదగాలని సభాపతి ఆకాక్షించారు.

రాష్ట్ర పశు సంవర్ధక, మత్స్య శాఖ మంత్రి డా. సీదిరి అప్పలరాజు మాట్లాడుతూ విద్యార్థులు తమ జీవితంలో ఎదిగేందుకు ఇటువంటి కార్యక్రమాలు స్ఫూర్తిదాయకమని అన్నారు. పేదలకు ఉచితంగా అందించాల్సిన విద్య,వైద్య రంగాలను గత ప్రభుత్వాలు మరచాయన్నారు. అటువంటి రంగాలను అభివృద్ధి చేయాలనే సంకల్పంతో విద్యారంగంలో అనేక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన సంగతిని వివరించారు.

అందులో భాగంగానే రాష్టంలోని 40 వేలకు పైగా పాఠశాలలను, వేలకు పైగా కళాశాలలను నాడు–నేడు క్రింద ముందస్తు నిధులను విడుదల చేసి మార్పుచేసిన సంగతిని స్పష్టం చేశారు.విద్యార్థులకు ఇతరులతో పోటీపడేలా ఆంగ్ల మాధ్యమం, ట్యాబులు పంపిణీ చేసిన సంగతిని గుర్తించాలన్నారు.

## ఆంధ్రప్రదేశ్ అద్భుతమైన ప్రగతి

ఏపీ శాసనసభాపతి తమ్మినేని సీతారాం

పొందూరు : వ్యవసాయ రంగంలో ఆంధ్రప్రదేశ్ అద్భుతమైన ప్రగతి దిశలో పయనిస్తుందని ఏపీ శాసనసభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. సేద్యాన్ని వృత్తిగా నమ్ముకున్నవాడు మధ్యవర్తుల చేతిలో అనాథగా దగా పడే రోజులు పోయాయన్నారు. విత్తనాలు సరఫరా నుండి, సాగుకు సహకారం అందిస్తూ,ఎరువులు కూడా రాయితీతో అందిస్తూ, వంట కొనుగోలు వరకు రాష్ట్ర ప్రభుత్వమే చేపట్టిందన్నారు.ఈ ప్రక్రియలో ఎటువంటి మధ్యవర్తులు లేరన్నారు.దీనివలన రైతుకు మేలైన మద్దతు ధర లభిస్తుందన్నారు. శుక్రవారం పొందూరు మండలం తండ్యం గ్రామంలో రైతు భరోసా కేంద్రం వద్ద వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు రాయితీతో కూడిన విత్తనాలను అందజేసే కార్యక్రమంలో సభాపతి పాల్గొని విత్తనాలు పంపిణీ చేశారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో వైసీపీ సర్కార్ ప్రారంభించిన రైతు భరోసా కేంద్రాలు, రైతాంగానికి బాసటగా నిలుస్తున్నాయన్నారు. అన్నదాతలకు ఖరీఫ్ లో రాయితీ వరి విత్తనం పంపిణీకి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. వైఎస్సార్ రైతు భరోసా కేంద్రాల (ఆర్బీకేలు) ద్వారా 13 రకాల వరి విత్తనాల పంపిణీకి చొరవ తీసుకుందన్నారు.. గతేడాది రాష్ట్రంలో 39.54 లక్షల ఎకరాల్లో వరి సాగవగా,ఈ ఏడాది 41.20 లక్షల ఎకరాల్లో సాగు చేయాలని లక్ష్యంగా నిర్దేశించిందన్నారు.ప్రస్తుత సీజన్ కోసం ఏపీ విత్తనాభివృద్ధి సంస్థ ద్వారా సర్టిఫై చేసిన 2.37 లక్షల క్వింటాళ్ల రాయితీ విత్తనాన్ని రైతులకు అందిస్తున్నమన్నారు.జాతీయ భద్రత మిషన్ పరిధిలోని శ్రీకాకుళం జిల్లాలో కిలోకి రూ.10, రాయితీపై పంపిణీ చేసేందుకు చర్యలు చేపట్టిందన్నారు. వీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఆర్బీకేల ద్వారా వాస్తవ సాగుదారులకు మాత్రమే వరి వంగడాలను పంపిణీ చేసేలా ఏర్పాట్లు సాగుతున్నాయన్నారు. ఆర్బీకేల్లో నమోదు చేసుకున్న రోజే సబ్సిడీ పోను మిగిలిన నగదు మొత్తాన్ని చెల్లించాలన్నారు.పంపిణీకి ముందు వాటి నాణ్యతను విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ (వీఏఏ), మండల వ్యవసాయాధికారి (ఎంఏవో), వ్యవసాయ అసిస్టెంట్ డైరెక్టర్ (ఏడీఏ)లు పరీక్షిస్తున్నారన్నారు. ఇందుకోసం ప్రతి ఆర్బీకే వద్ద మినీ సీడ్ టెస్టింగ్ కిట్లను అందుబాటులో ఉంచడం జరుగుతుందన్నారు. సబ్సిడీ విత్తన పంపిణీ ప్రక్రియను పర్యవేక్షించేందుకు జిల్లా స్థాయిలో ప్రత్యేకంగా పర్యవేక్షణ కమిటీలు ఏర్పాటు చేశారన్నారు. సబ్సిడీ విత్తనంతో నాటిన పంటను తప్పనిసరిగా ఈ క్రాప్ నమోదు చేసుకునేలా రైతులకు చైతన్యవంతులు చేసినట్లు తెలిపారు.దీనిపై వ్యవసాయ సలహా మండళ్ల ద్వారా రైతులకు అవగాహన కల్పించిందన్నారు.

## కవి సమయం

### 'జీవన ప్రయాణం'

కలసి మెలసి మెలుగుదాం
చేయి చేయి కలుపుదాం
కలుపుగోరు జీవితాలు గడుపుదాం.
అన్ని వున్న భారతావనిలో...
పుణ్యమైన పుడమిన పుట్టినాం;
శ్రమ జీవన సాధనలో...
కలిమి గలిగి యెదుగుదాం.
కరువు పెరిగి బుజ్జిన
బరువు బుట్ట యెలాన?
ధరలు అదుపు చేయాలోయ్
పాలన అని పించాలోయ్
మాటలతో కోటలు కావు
గాంధీబాబు చెప్పిందినవోయ్;
పల్లె, పేట పాటులతో...
నిండివున్న నవ్వులతో...
నిక్కచ్చి స్వరాజ్య మోనోయ్


...కవితా రచన
మజ్జి శ్యామసుందరరావు

## పంచాంగం

| | |
|---|---|
| అమావాస్య ఉ.8.54; మృగశిర సా.5.25; వ.రా.2.21ల 4.03 | ఆదివారం 18-06 -2023 |

a **మేషం** : ప్రియతములతో విరామ కాలక్షేపాలతో పాల్గొంటారు. కపటం లేని మీ ఆలోచనలు, సలహాలు మీకు అభిమానుల్ని సంపాదించి పెడుతుంది. ఇంటా బయటా సమస్యలు తలెత్తినా తెలివితో పరిష్కరిస్తారు. రవాణా వ్యవ హారాల్లో ఆచితూచి వ్యవహరించండి. b **వృషభం** : విదేశీ యత్నాలలో కొన్ని అవాంతరాలు ఎదురైనా విజయం సాధిస్తారు. వ్యాపారాభివృద్ధికి కొత్త కొత్త ప్రణాళికలు, పథకాలు అమలు చేస్తారు. విలాస వస్తువులు అమర్చుకోవాలనే స్త్రీల కోరికలు నెరవేరుతాయి. రుణ విముక్తులు కావాలనే మీ ఆలోచన ఫలిస్తుంది. సోదరీ, సోదరులతో కలహాలు తలెత్తుతాయి.c **మిథునం** :రవాణా రంగాల వారికి ప్రయాణీకులతో ఇబ్బందులను ఎదుర్కొంటారు. డాక్టర్లు అరుదైన శస్త్రచికిత్సలను సమర్థంగా పూర్తి చేస్తారు. కుటుంబ సభ్యులతో ఉల్లాసంగా గడుపుతారు. పెద్దల ఆరోగ్యములో మెళకువ అవసరం. ప్రముఖుల కలయిక ప్రయోజనకరంగా ఉంటుంది. బంధుమిత్రులను కలుసు కుంటారు. d **కర్కాటకం** : రాజకీయ నాయకులకు మంచి పేరు, ఖ్యాతి లభి స్తుంది. రవాణా వ్యవహారాల్లో ఆచితూచి వ్యవహరించండి. స్త్రీలకు తలపెట్టిన పనిలో ఆటంకాలను ఎదుర్కొంటారు. అనవసరపు సంభాషణ వల్ల సహోద్యోగులతో ఆకస్మిక భేదాభిప్రాయాలు తలెత్తే ఆస్కారం ఉంది. ప్రముఖుల కలయికతో పనులు పూర్తవుతాయి. e **సింహం** : ఇతరులను ధనసహాయం అడగటానికి అభిజాత్యం అడ్డువస్తుంది. వృత్తుల వారికి శ్రమకు తగిన ప్రతిఫలం దక్కుతుంది. పెద్దల ఆరోగ్యం గురించి ఆందోళన చెందుతారు. ఉద్యోగస్తులకు మంచి గుర్తింపు రాణింపు లభిస్తుంది. పుణ్యక్షేత్రాలను సందర్శిస్తారు. షాపు గుమాస్తాలు, అకౌంట్లకు ఒత్తిడి, పనిభారం అధికం.f **కన్య** : బ్యాంకు పనులు మందకొడిగా సాగుతాయి. దైవ సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటారు. కుటుంబీకుల కోసం నూతన పథకాలు రూపొందిస్తారు. పోస్టల్, టెలిగ్రాఫ్, కొరియల్ రంగాలవారికి శ్రమాధిక్యత. జూదాల్లో ధననష్టం, చికాకులు ఎదుర్కొంటారు. ద్విచక్ర వాహనంపై దూర ప్రయాణం ఆలోచన విరమించుకోవడం మంచిది.g **తుల** : చిన్ననాటి వ్యక్తుల కలయిక సంతోషం కలిగిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల పనివారికి ఒత్తిడి, చికాకులు వంటివి అధికమవుతాయి. గతంలో నిలిపి వేసిన వ్యాపారాలు, పనులు పునః ప్రారం భించేందుకు చేయు యత్నాలు కలిసివస్తాయి. కోర్టు వ్యవహారాలు అనుకూలిస్తాయి. ప్రముఖుల కలయిక ప్రయోజనకరంగా ఉంటుంది.h **వృశ్చికం** :ఆదాయానికి మించి ఖర్చులుంటాయి. బ్యాంకుల్లో మీ పనుల్లో స్వల్ప ఆటంకాలు ఎదుర్కోవలసి ఉంటుంది. కుటుంహంలో చికాకులు తొలగిపోయి మానసిక ప్రశాంతత నెలకొంటుంది. బంధువుల రాకతో గృహంలో సందడి కానవస్తుంది. రాజకీయ నాయకులకు ఊహించని మార్పులు చోటుచేసుకుంటాయి. i**ధనుస్సు** : ఆర్థిక వ్యవహారాలు సంతృప్తికరంగా సాగుతాయి. లౌక్యంగా పనులు చక్కబెట్టుకోవాలి. ఆస్తి, స్థల వివాదాలు కొలిక్కివస్తాయి. పాత మిత్రుల కలయికతో మీలో కొత్త ఉత్సాహం చోటుచేసుకుంటుంది. విద్యార్థులకు తోటివారి కారణంగా చికాకులు తప్పవు. వృత్తి, ఉద్యోగ, వ్యాపారాల్లో పోటీతత్వము పెరుగుతుంది.j **మకరం** : ఆదాయ వ్యయాలకు ఏమాత్రం పొంతన ఉండదు. మీ మాటే నెగ్గాలనే పట్టుదల మంచిది కాదు. స్త్రీలకు ఆరోగ్యంలో చిన్న చిన్న చికాకులు తలతెత్తగలవు. జాగ్రత్తలు అవసరం. బ్యాంకు వ్యవహారాల్లో ఇబ్బందులు తలెత్తుతాయి. ప్రైవేట్ సంస్థల్లోని వారు తోటి వారితో స్నేహ భావంతో సంచరిస్తారు. k **కుంభం** :మీ శ్రీమతి వైఖరిలో మార్పు సంతోషం కలిగిస్తుంది. ఆత్మీయుల రాకతో గృహం కళకళ లాడు తుంది. ప్రయాణాల్లో ఊహించని చికాకులను ఎదురవుతాయి. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. హామీలు, మధ్యవర్తిత్వాలకు దూరంగా ఉండటం క్షేమదాయకం. కొబ్బరి పండ్ల పూల వ్యాపారులకు కలిసి రాగలదు. L **మీనం** :కొత్త పనులు చేపట్టకుండా ప్రస్తుతం చేస్తున్న వాటి పైనే శ్రద్ధ వహించండి. మీ శ్రీమతి సలహా పాటించడం చిన్నతనంగా భావించకండి. రావలసినధనం అనుకోకుండా చేతి కందుతుంది. విద్యార్థులు అనవసర భయాందోళనలు విడనాడి శ్రమించినట్లైతే జయం పొందగలరు.

## మహిమాన్వితం... శివగంగ ఆలయం



పద్మాకారంలో ఆలయం. కింద గంగమ్మ.. మధ్యన రాజరాజేశ్వరి మాత..ఆ పైన త్రినేత్రుడు కొలువుదీరిన మహాద్భుతమైన చోటు. చుట్టూ పద్మరేకుల్లా చిన్నచిన్న శివాలయాలు.., రావి, వేప, మేడి చెట్లు అల్లుకొని త్రివృక్షమై బాసిల్లుతున్న ప్రాంతం..అదే మహేశ్వరంలోని శివగంగ రాజరాజేశ్వరస్వామి ఆలయం. కాకతీయుల కాలంలో నిర్మాణమైన ఈ ఆలయం దినదినాభివృద్ధి చెందుతూ.. భక్తుల కొంగుబంగారమై అలలారుతోంది. కాక తీయుల కాలంలో రాజరాజేశ్వరస్వామి ఆలయం నెలకొల్పడంతో ఈ గ్రామానికి మహేశ్వరం అని పేరు వచ్చింది. శివగంగలో కొలువుదీరిన ఈ ఆలయం సందర్శకులను ఇట్టే కట్టిపడే స్తుంది. ఈ ఆలయ నిర్మాణం పద్మాకారంలో ఉంటుంది. దీనిచుట్టూ శ్రీహరిహరేశ్వరుడు, శ్రీమల్లీశ్వరుడు, శ్రీఅవిముక్తే శ్వరుడు, శ్రీఅఘోరేశ్వరుడు, శ్రీఅమరేశ్వరుడు, శ్రీఅమృతే శ్వరుడు, శ్రీగంగాధేశ్వరుడు, శ్రీఇష్ట కామే శ్వరుడు, శ్రీముకే శ్వరుడు, శ్రీకాళహస్తీశ్వరుడు, శ్రీఏకాంబేశ్వరుడు, శ్రీమణి కర్ణికేశ్వరుడు, శ్రీమహా నందీశ్వరుడు, శ్రీఅమరావతీ శ్వరుడు, శ్రీకాశీపతీశ్వరుడు, శ్రీమంగళగౌరీశ్వరుడు ఆల యాలు పదరేకుల్లా ఉంటాయి.

ఆలయంలోని అష్టాదశంగా (18 సంఖ్య వచ్చేలా) నిర్మించడం విశేషం. సహాజంగా శివుడి తలపై గంగ ఉంటుంది. ఇక్కడ మాత్రం గంగలోనే శివుడు ఉండడంతో ఆయన

### సంకీర్తన

కింది భాగంలోనే రాజేశ్వరీ దేవి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. ఈ శివగంగలో స్నానమాచరిస్తే వారి దోషాలు పోతాయని భక్తుల నమ్మకం.కాకతీయుల కాలం నాటి చరిత్రకు నిలువుటద్దంగా ఆలయం పక్కనే గడికోట నిర్మాణం నేటికీ నిలిచి ఉంది. కొంత శిథిలావస్థకు చేరినప్పటికీ కోటలోని కట్టడాలు నేటికి సందర్శకులను ఆకట్టుకుంటున్నాయి. గడికోట చుట్టూ ఆర్చిలతో పాటు మధ్యలో ఉన్న కొలను ను అద్భుతంగా నిర్మించారు.ఆలయం ముందున్న చెట్టుకు ఓ చరిత్ర ఉంది. రావి, వేప, మేడి చెట్లు ఒకేచోట పెరగడంతో దీన్ని తివృక్ష చెట్టుగా పిలుస్తారు. పిల్లలు కానివారు ఈ చెట్లకు కొత్త కొబ్బరికాయ కట్టితే పిల్లలు పుడుతారని నమ్మకం. ఈవృక్షం కిందనే నాగేంద్రాలయం ఉంది.

తానీషా నవాబుల వద్ద పని చేసిన అక్కన్న మాదన్నలు 1672లో వారి పర్యటనలో భాగంగా శిథిలావస్థలో ఉన్న ఈ ఆలయాన్ని పునరుద్ధరించారు. అప్పటి రాజధాని గోల్కొండ కోటకు పశ్చిమ భాగాన 37 కిలో మీటర్ల దూరంలో ఈ దేవాలయం ఉంది. శంషాబాద్ మండలంలోని చిన గోల్కొండ, పెద్ద గోల్కొండ గ్రామాల మీదుగా అక్కన్న ,మాదన్నలు ఇక్కడికి చేరుకునేవారట.

మహేశ్వరం ఆలయంతో పాటు సమీపంలోనే కోదండరామస్వామి ఆలయం, శివగంగ పుష్కరిణి, విష్ణు భగవాన్, ఆంజనేయస్వామి ఆలయాలను సైతం అక్కన్న మాదన్నలు నిర్మించినట్లు ప్రతీతి . ఎనిమిదేళ్ల కాలంలో వీటి నిర్మాణం పూర్తయినట్లు చరిత్ర చెబుతోంది.

1677లో ఈ ఆలయం పునర్‌నిర్మాణంలో ఉన్నప్పుడు శ్రీశైలం దర్శనానికి వెళ్లిన శివాజీ కూడా రాజరాజేశ్వరస్వామిని దర్శించుకొని వెళ్లినట్లు చరిత్ర చెబుతుంది. 1687లో ఔరంగజేబు దాడిలో గుడిని ధ్వంసమైనట్లు చెబుతుంటారు.



# సత్యదేవుని సన్నిధిలో పాడి పంటలు వృద్ధి కొరకు వరుణ దేవతాక మహా మంత్ర జపములు



అన్నవరం, విజయభాను న్యూస్ : ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దివ్య సన్నిధిలో ఆంధ్రప్రదేశ్ లో సువృష్టి మరియు పాడిపంటలు వృద్ధి కొరకు వైదిక కమిటీ వారి సూచనల ప్రకారం ప్రస్తుతం నిర్వహించుచున్న విరాటపర్వం పారాయణతో పాటుగా వర్షములు పడుట కొరకు ది.17.06.2023 వ తేదీ నుండి ది.21.06.2023వ తేదీ వరకు ఉదయం 7.30 నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు ఋష్యశృంగ ఆవాహన, సుబ్రహ్మణ్య ఆహ్వానము,వారుణాను వాక మంత్ర పఠనము,వరుణ జపములు నిర్వహించుటకు నిర్ణయించడమైనది.కావున నేటి నుండి వరుణ దేవతాక మహా మంత్ర జపములు ప్రారంభ మైనవి.ఈ కార్యక్రమంలో ఆలయ పిఆర్వో దామెర.కృష్ణారావు,ఆలయ పర్యవేక్షణాధికారి కృష్ణ ప్రసాద్,టెంపుల్ ఇన్స్పెక్టర్ అచ్యుత రామయ్య,ఆలయ ప్రధాన అర్చకులు ఇంద్ర గంటి.బుల్లి, వ్రత పురోహితులు నాగభట్ల.రవి శర్మ,పాలంక. పట్టాభి, అంగర. సతీష్, ఇంద్రగంటి సుధీర్,దత్తు శర్మ వేద పండితులు అర్చకులు భక్తులు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం చిత్రపటానికి పాలాభిషేకం




సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న దృశ్యం

రాజాం (విజయభాను న్యూస్) : రాజాంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద శనివారం సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం వైద్య ఆరోగ్య శాఖ కాంట్రాక్ట్ ఉద్యోగులు నిర్వహించారు. కాంట్రాక్ట్ ప్రాతిపదికన పనిచేస్తున్న ల్యాబ్ టెక్నీషియన్లు, హెల్త్ అసిస్టెంట్లు ఈకార్యక్రమాన్ని ఎమ్మెల్యే కంబాల జోగులు చేతులమీదుగా నిర్వహించారు. తమను రెగ్యులర్ చేయడంతో ఈ కార్యక్రమం చేశామని వెల్లడించడంతో పాటు థ్యాంక్యూ సీఎం సార్ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో లాబ్ టెక్నీషియన్ రవిచంద్ర, వెంకయ్య, హరి, రాజు, వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

# డముకు అంగన్వాడీ కేంద్రంలో "జన భాగి దారీ" కార్యక్రమం

## - "జన భాగీ దారి "కార్యక్రమంలో చిన్నారులను భాగస్వామ్యం చేయాలి

## - సూపర్వైజర్ శాంతిప్రియ



అనంతగిరి, విజయభాను న్యూస్ : మండలంలోని కొండిబ పంచాయితీ డముకు అంగన్వాడి కేంద్రంలో చిలకల గడ్డ సెక్టార్ సూపర్వైజర్ శాంతిప్రియ ఆదేశానుసారం కొండిబ, తైడ అంగన్వాడి కేంద్రాలు కలిసి డముకు అంగన్వాడి కేంద్రంలో "జన భాగీ దారీ" కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించి ప్రీస్కూల్ పిల్లల తల్లులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. చిన్నారులు భాగస్వామ్యం చేసేలా చిన్నారులను ప్రోత్సహించాలని ఐసిడిఎస్ అనంతగిరి చిలకలగడ్డ సెక్టార్ సూపర్వైజర్ శాంతిప్రియ సూచించారు.అంగన్ వాడి కేంద్రం లో "జన భాగీ దారీ" కార్యక్రమం ద్వారా చేపడుతున్న కార్యక్రమా లను చిన్నారుల తల్లి దండ్రులకు వివరించారు. కార్యక్రమంలో తైడ, కొండిబ అంగన్వాడి కార్య కర్తలు మంజుల, భారతి మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రంలో ఫోర్ డెవలప్మెంట్ కార్నర్స్ ఏర్పాటు చేసి అంగన్వాడీ ద్వారా చిన్నారులకు పౌష్టిక ఆహారం అందించడంతో పాటుగా ఆట - పాటలతో కూడిన విద్యను అందించడం జరుగుతుందని , తల్లిదండ్రులను కుటుంబ సభ్యులను అంగన్వాడీ కేంద్రానికి ఆహ్వానించి అంగన్వాడీ ద్వారా చేస్తున్న ప్రీ-స్కూల్ కార్యక్రమాలు పిల్లల సమగ్రాభివృద్ధికి ఎలా ఉపయోగపడుతుందో అన్న విషయాన్ని వివరించారు.

సమాజంలో చిన్నారులకు పూర్వ ప్రాథమిక విద్యా కార్యక్రమాల ఆవశ్యకతపై అవగాహనను పెంపొందించటానికి జన భాగీదారీ కార్యక్రమం చేపట్టడం జరుగు తోందని తల్లిదండ్రులకు వివరించారు. కార్య క్రమంలో బాగంగా చిన్నారులకు వివిద రకాల ఆటలతో కూడిన విద్యపై తర్ఫీదు నిచ్చారు. కార్యక్రమంలో మహిళా పోలీస్ లక్ష్మి, లబ్ధిదారులు ,ప్రీస్కూల్ పిల్లలు, అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# సత్యదేవుని నిత్యాన్నదాన ప్రధకానికి రూ.1,01,116/- విరాళం



అన్నవరం, విజయభాను న్యూస్ : కాకినాడ జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి హైదరాబాదు కు చెందిన పిన్నప రెడ్డి.శ్రీనివాస్ రెడ్డి రూ.1,01,116/- విరాళమును దేవస్థానం ఇఇ పర్వత.గుర్రాజు కు అందజేసి ప్రతీ సంవత్సరం దీనిపై వచ్చు వడ్డీతో ప్రతీ సంవత్సరం మార్చి 3వ తేదీన అన్నదానం జరిపించవలసిందిగా కోరారు.ఈ సందర్భంగా దాతలను ఇఇ గుర్రాజు అభినందించారు.

# స్వరూపానందేంద్ర ఆశీస్సులు అందుకున్న ప్రత్తిపాడు ఎమ్మెల్యే



కాకినాడ, విజయభాను న్యూస్ : జిల్లా ప్రత్తిపాడు ఎమ్మెల్యే పర్వత పూర్ణచంద్ర ప్రసాద్ శనివారం విశాఖ శ్రీ శారదాపీఠాన్ని సందర్శించారు. రాజశ్యామల అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పీఠాధిపతులు స్వరూపానందేంద్ర స్వామి ఆశీస్సులు అందుకున్నారు. పీఠాధిపతులు ఏటా రిషికేష్ లో చేపట్టే చాతుర్మాస్య దీక్ష వచ్చే నెల(జూలై) 3వ తేదీన ప్రారంభం కానుంది. దీక్ష కోసం స్వరూపానందేంద్ర, స్వాత్మానందేంద్ర స్వాములు 21వ తేదీన విశాఖ నుండి బయలు దేరుతున్నారు. ఈ నేపధ్యంలో పీఠాధిపతులను ప్రత్తిపాడు ఎమ్మెల్యే కలిసి ఆశీస్సులు తీసుకున్నారు.

# తడి,పొడి చెత్తను వేరు వేరుగా వేయాలి

భీమునిపట్నం, విజయభాను న్యూస్ : తడి, పొడి ప్రమాదకర మైన చెత్తను వేరు వేరుగా చేసి ఇంటికి వచ్చే జి.వి.యం.సి. వాహనానికి అందించాలని 1 వ వార్డు పారిశుధ్య,పర్యావరణ కార్యదర్శులు తెలిపారు. జివిఎంసి పరిధి తగరపువలసలో ఉన్న సాయి రవీంద్ర స్కూల్ లో శనివారం పరిశుభ్రత పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ పరిశుభ్రత పాటించాలనీ, చెత్తను వేరువేరుగా వేయాలనీ, అంతే కాకుండా పాలిథిన్ సంచులను విడిచిపెట్టి గుడ్డ సంచులను మాత్రమే వినియోగించాలని చెప్పారు.ఈ కార్యక్రమం లో వార్డ్ పారిశుధ్య, పర్యావరణ కార్యదర్శులు, వార్డ్ 1 శానిటరీ ఇన్స్పెక్టర్, కరెస్పా ండెండ్ భోగేల క్రిష్ణ,ప్రిన్సిపల్ వాండ్రసి సతీష్, టీచర్స్ పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మార్వో బదిలీ వెనక ఆంతర్యం ఏమిటి

## - ప్రభుత్వ స్థలాలు గేడ్డవాగులుకు కొమ్ము కాసారా

## - పి.బోనంగి రహదారి కారణమయ్యే

పరవాడ, విజయభాను న్యూస్ : పరవాడ మాజీ తహసిల్దార్ మల్లేశ్వరరావు బదిలీ వెనక అంతరిమేటని పలువురు గుసగుస ఆడు తున్నారు.. ఆయనకి పదవీకాలం ఉన్న ఆయన స్పీడ్ ఆయన్ని బదిలీ చేసిందని పలువురు గగ్గులు పెడుతున్నారు.. కబ్జాదారులకు భూకబ్జా దాలకు ఆయను కమ్ము కాస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి.. ముఖ్యంగా పి బోనంగి ఆర్ అండ్ బి రహదారికి ఇరువైపులా ఉన్న కలవాట్లు అభివృద్ధికి ఆయన వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న విషయమే ఆయన బదిలీకి కారణమని పలువురు గొగ్గులు పెడుతున్నారు.. స్థానిక ఎమ్మెల్యే గ్రామాల్ని అభివృద్ధి చేయడమే ఆయన ఏకేకి లక్ష్యం. అయినప్పటికీ పి బోనంగి గ్రామంలో అభివృద్ధికి ఆయన ఆటంకం కలిగించడమే మాజీ తాసిల్దార్ బదిలీకి ముఖ్య కారణమని గ్రామస్తులు అంటున్నారు.. దీంట్లో ఆర్ అండ్ బి అధికారి ఒకరు మాజీ సర్పంచ్ కి కొమ్ము కాయడం కూడా ఒక కారణమని పలువురు అంటున్నారు.. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గ్రామాల అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా పెట్టుకుంటే అధికారులు వారికి నీరు కాస్తున్నారు అని పలువురు గగ్గోలు పెడుతున్నారు. అధికారం ఉన్న పి బోనంగి గ్రామం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉండడానికి కారణం ఏంటో తెలియడం లేదని స్థానికులు గగ్గులు పెడుతున్నారు.. ఇప్పటికైనా పీ బోనంగి గ్రామాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తారని అభివృద్ధి చేసి చూపిస్తారని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు...

# కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో జూలై 1నుండి గ్రహణం మొర్రి చికిత్సలు



కాకినాడ, విజయభాను న్యూస్ : ముత్తూట్ పప్పాచన్ ఫౌండేషన్, కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి భాగస్వామ్యములో రాష్ట్రానికి చెందిన చిన్నారులు, యువకులకు "మిషన్ స్మైల్" పేరిట ఉచిత గ్రహణం మొర్రి శస్త్ర చికిత్సలను జూలై 1నుండి 4వ తేదీ వరకు అందిస్తోందని డిఎంఈ డాక్టర్ డివిఎస్ఎల్ నరసింహం, సూపరింటెంట్ డాక్టర్ హేమలత దేవిలు తెలిపారు. శనివారం కాకినాడ ఆసుపత్రిలో విలేకరులతో మాట్లాడుతూ ఇప్పటి వరకు విజయవాడ, విజయనగరం, విశాఖ పట్నం మిషన్ల ద్వారా ఇంతవరకు ఆంధ్రప్రదేశ్లో 520 మించి రోగులతో మొత్తం రాష్ట్రంలో 1200కు మించి శస్త్ర చికిత్సలు చేశారని చెప్పారు. జూలై 1వ తేదీన సుమారు 70-80 మంది రోగులు ప్రాథమిక పరీక్షల నిమిత్తం ప్రభుత్వ సామాన్య ఆసుపత్రికి వస్తారని అంచనా వేస్తున్నామన్నారు. అనంతరం జూలై 2 నుండి 4 వరకు అవసరమైన వారికి శస్త్ర చికిత్సలు జరుగునన్నారు. నాలుగు రోజులలో నిర్వహించబడే సమగ్ర గ్రహణం మొర్రి శస్త్ర చికిత్సల శిబిరం (మిషన్) ద్వారా ప్లాస్టిక్ సర్జరీ, అనస్థీషియాలజీ, పిడియాట్రిక్స్, డెంటిస్ట్, స్పీచ్ లాంగ్వేజ్, పేథాలజీ, నర్సింగ్ వంటి విభాగాలలో దేశానికి చెందిన వైద్య నిపుణులతో సుమారు 50 మందికి మించి శస్త్ర చికిత్స అందించగలమని తెలిపారు.

ముత్తూట్ పప్పాచన్ ఫౌండేషన్ (ఎం.పి.ఎఫ్) అవసరమైన సహాయ సహకారాలు అందచేస్తుందన్నారు. రోగులకు ఉచిత రవాణా సదుపాయం, ఆహా రం, నివాసం, వైద్య పరీక్షలు, శస్త్ర చికిత్సలు, మందులు అందించనున్నట్లు వెల్లడించారు. శస్త్ర చికిత్స అనంతరం రోగులకు ఉచిత శస్త్ర చికిత్సానంతర సదుపాయాలు కల్పింస్తారని, కాకినాడకు దగ్గరగా ఉన్న జిల్లాలలో సుమారు 35-40 మంది రోగులకు ఆసుపత్రి వర్గాలు గుర్తించామని నరసింహం, హేమలతలు చెప్పారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు జోనల్ హెడ్ మణి కిరణ్, నేషనల్ ప్రోగ్రాం హెడ్ రెహమాన్, వైద్యులు రత్న భూషణ్, విశ్వనాథన్ తదితరులు పాల్గొన్నారు.

## అవంతి లో ఈ ఏడాది నుండి ఎం సి ఏ

భీమునిపట్నం, విజయభాను న్యూస్ : స్థానిక అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో ఈ ఏడాది నుండి 'ఎం సి ఏ' కోర్స్ ను ప్రారంభిస్తున్నట్లు కళాశాల డైరెక్టర్ డా . ఎ చంద్ర శేఖర్ తెలిపారు. విద్యార్థినీ,విద్యార్థులు ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణులై, సాఫ్ట్వేర్ రంగం లో ఉద్యోగం సంపాదించాలని ఆసక్తి గల అభ్యర్థులు కు ఇది ఒక మంచి అవకాశమని, దీనికొరకు ప్రవేశ పరీక్ష అయిన ఏపీ-ఐసెట్ లో అర్హత సాధించి ఉండాలని చెప్పారు. ఆలాగే విద్యార్థులు కళాశాల ఎంపిక చేసుకున్నపుడు ఆ కళాశాల యొక్క ప్లేసెమెంట్స్ కూడా చూసుకోవాలని అన్నారు. ఈ సంవత్సరం లో మా కళాశాల నుండి ఇంజనీరింగ్ విభాగం లో సుమారు గా 65 ప్రాంగణ ఎంపికలు జరగగా 413 మంది ఎంపికయ్యారని, కాబట్టి అవంతి కూడా ఒక మంచి ఎంపిక అవుతుందని తెలిపారు.

# నేడు ఉచిత హోమియో మెడికల్ క్యాంపు

భీమునిపట్నం : విజయభాను న్యూస్ : స్థానిక చిన్న బజార్ లో ఉన్న కలిగొట్ల స్నిగ్ధ శ్రీదేవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేడు 62 వ ఉచిత హోమియో మెడికల్ క్యాంపు నిర్వహించనున్నట్లు ఫౌండేషన్ చైర్మన్ కలిగొట్ల శ్రీరామ్ తెలిపారు. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం1.30 వరకు నిర్వహిస్తామని ఉచిత హోమియో మెడికల్ క్యాంపు లో అన్ని రకాల వ్యాధులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా..

హోమియో మందులు, అనుభవజ్ఞులైన వైద్యులుచే అందజేస్తామని చెప్పారు. ఈ అవకాశంను అందరూ వినియోగించు కోవాలనీ ఆయన కోరారు.

# 21న తిరుమల పాలెం కు జిల్లాలో ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలు తరలిరండి

## - రాజకీయ, కార్మిక సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం డిమాండ్

## - దాడి చేసిన వారిపై అరెస్టులు చేసే వరకు ఉద్యమం ఆగదు - సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటిపాక మధు, దళిత, ప్రజా సంఘాల నేతల డిమాండ్..

కాకినాడ, విజయభాను న్యూస్ : గోకవరం మండలం, తిరుమల పాలెం లో అంబేద్కర్ విగ్రహం తొలగింపు ఘటనలో అర్ధరాత్రి దళితులపై దాడి చేయడాన్ని ఖండిస్తూ శనివారం ఉదయం కాకినాడలో స్థానిక సుందరయ్య భవన్లో దళిత, వామపక్ష, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటిపాక మధు, సిపిఐ ఎంఎల్ రాష్ట్ర నాయకులు జే. వెంకటేశ్వరరావు, బహుజన సమాజ పార్టీ జిల్లా అధ్యక్షులు సుబ్రహ్మణ్యం, టి ఎన్ టి యు సి రాష్ట్ర వర్కింగ్ కమిటీ మెంబర్ సబ్బతి ఫన్నీశ్వరరావు లు మాట్లాడుతూ ప్రజలకు రక్షణగా ఉండే వారిని రక్షించవలసిన పోలీసులే గోకవరం మండలం తిరుమల పాలెం లో మహిళలు, చిన్న పిల్లలు అని చూడకుండా చీరలు లాగేసి కొట్ట డం దారుణమని, ఈ ఘటనపై ప్రభుత్వం స్పందించక పోవడం విచారకరమని, దళితుల ప్రభుత్వం అని చెబుతూనే దళితులపై దాడులు నిర్వహిస్తుందని, దాడులు జరుగుతుంటే రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు మౌనం వహిస్తుందో, వెనుక ఏ కుట్ర రాజకీయం దాగి ఉందో, ఈ రాష్ట్ర ప్రభుత్వం రాజకీయ ప్రయోజనాల కొరకే ఈ దాడులు నిర్వహిస్తుందని వారన్నారు. ఈనెల 21వ తేదీన చలో తిరుమల పాలెం కు ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలు తరలిరావాలని వారు పిలుపునిచ్చారు. తిరుమల పాలెం లో జరుగుతున్న అన్యాయంపై ప్రశ్నించకపోతే అన్ని గ్రామాల్లోని ఇదే పరిస్థితి కొనసాగిస్తారని, తిరుమల పాలెం ప్రజలకు మద్దతు పలుకుదామని, ప్రభుత్వాన్ని నిలదిద్దామని, ఇలాంటి సంఘటన మరొక ప్రాంతంలో పునరావృతం కాకుండా ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని వారన్నారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజకుమార్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్, ఐఎన్టియుసి రాష్ట్ర నాయకులు తాళ్లూరి రాజు, జై భీమ్ భారత్ పార్టీ జిల్లా పార్లమెంట్ నియోజకవర్గం నాయకులు ఏనుగుపల్లి కృష్ణ లు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు కొందరి వాడి కాదని అందరివాడని, కొంతమంది వ్యక్తిగత స్వార్ధ రాజకీయ ప్రయోజనాల కొరకు ఒక వర్గానికి చెందిన వారిగా ముద్ర వేసి రాజకీయం చేస్తున్నారని, అసలు తిరుమల పాలెం లో అంబేద్కర్ విగ్రహం తీయడానికి కారకులు ఎవరో, కులాలను రెచ్చ కొట్టే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, దళితులపై దాడులు చేసిన వారిపై చట్టపరమైన కేసులు నమోదు చెయ్యాలని, కేసులు నమోదు చేసే వరకు ఈ ఉద్యమం ఆగదని, ఈ ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని వారు అన్నారు. ఈ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ఎన్నడూ లేని విధంగా ప్రజలపై లాఠీచార్జి చేయడం అమానుష్యమని, ప్రజలపై లాఠీ చార్జ్ చేసిన వారిని తక్షణమే విధుల నుంచి తొలగించాలని వారు డిమాండ్ చేశారు.

తిరుమల పాలెం లో దళితులపై దాడి చేసిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు చేసేవరకు ఈ పోరాటం ఉంటుందని, ఇప్పటికైనా ఈ రాష్ట్ర ప్రభుత్వం స్పందించకుంటే ఎస్సీ ఎస్టీ బీసీ వర్గాలను ఐక్యము చేసి 2024 ఎన్నికల్లో ఈ రాష్ట్ర ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్తామని వారన్నారు.

ఈ కార్యక్రమంలో పిఎస్. నారాయణ సీనియర్ ఏఐటీయూసీ నాయకులు, రమణ, కాశీ,నాగు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో దగ్ధమైన పూరిళ్ళు

**– ప్రభుత్వ పరంగా ఆదుకుంటామన్న ఎమ్మెల్యే పర్వత**

**– తక్షణ సాయం పది వేల రూపాయలు అందజేసిన ఎమ్మెల్యే పర్వత**



అన్నవరం (విజయభాను న్యూస్) : కాకినాడ జిల్లా అన్నవరం స్ధానిక ఎస్.వి.ఎస్.ఎస్ డిగ్రీకాలేజీ సమీపంలో గల లేఅవుట్ సైట్ లో శుక్రవారం సాయింత్రం కోళ్ల. అప్పల నర్స(పాప)కు చెందిన నివాసపు పూరి పాక విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కు పూర్తిగా దగ్ధం అయ్యింది.విషయం తెలిసిన వెంటనే ప్రత్తిపాడు నియోజకవర్గం ఎమ్మెల్యే పర్వత.పూర్ణచంద్ర ప్రసాద్ అగ్నిభాదిత ప్రాంతానికి చేరుకుని బాధితురాలు కోళ్ల. అప్పలనర్స నుండి వివరాలు ఆడిగి తెలుసుకుని వెంటనే తక్షణ సహాయముగా పది వేల రూపాయలు అందజేసి ప్రభుత్వపరంగా అన్ని విదాలా ఆదుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షుడు దారా.రమణ,గ్రామ సర్పంచ్ శెట్టిబత్తుల.కుమార్ రాజా, ఉప సర్పంచ్ బొబ్బిలి.వెంకన్న, బిఎస్ ఎన్ఎల్ టివిసి మెంబర్ కొండపల్లి. అప్పారావు,అశిన. శ్రీను,మడ్డు వీరబాబు, గునూరి. అన్నవరం, ఈగల.రాఘవ తదితరులు పాల్గొన్నారు.

# బీసీల్లో చైతన్యం పెంచేందుకు యాత్రలు

**– అన్యాయం చేస్తున్న బీసీ నాయకులను ఓడిస్తాం – బీసీ ప్రజా సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు వాసంశెట్టి**



కాకినాడ, (విజయభాను న్యూస్) : బీసీ కులాలలో చైతన్యం పెంచేందుకు త్వరలోనే కాకినాడ సిటీ, రూరల్తో పాటు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో చైతన్య యాత్రను నిర్వస్తానని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బీసీ ప్రజాసంక్షేమ సంఘం అధ్యక్షులు వాసంశెట్టి రాజేశ్వరరావు అన్నారు. బీసీలకు అన్యాయం చేస్తున్నా ఆయా పార్టీలలో ఉన్న నాయకులు నోరు మెదపడం లేదని ఇది వారికి తగదన్నారు. ఆ పార్టీలలో ఉండి నోరు మెదప కుండా తొత్తులుగా పనిచేసే బీసీ నాయకులను తాము గుర్తిస్తున్నామని వారు గనుక ఏవైనా పార్టీల నుంచైనా ఎన్నికల్లో పోటీ చేస్తే ఓడించేందుకు మాత్రం తన వంతు ఎనలేని కృషి చేస్తానని వాసంశెట్టి పేర్కొన్నారు. వాసంశెట్టి జన్మదినం సందర్భంగా శుక్ర వారం రాత్రి ఆయన మిత్రులు, సన్నిహితులు ఆయన కార్యాలయంలో వేడుకలను నిర్వహించారు. ఇంద్రపాలెం గ్రామంలో ఉన్న బీసీ ప్రజా సంక్షేమ సంఘం కార్యాలయంలో ఆయన జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. బీసీల్లో ప్రజా చైతన్యం పెంచేందుకు వచ్చేవారం నుంచి యాత్రలు నిర్వహిస్తానని అలాగే బీసీ ప్రజలలో ఇంకా ఎంతో అట్టడుగులో భాగంలో ఉన్నారన్నారు. ప్రస్తుతం పరిస్థితుల్లో బీసీ ప్రజల ఆస్తులు, ప్రాణాలకు రక్షణ లేదన్నారు. బీసీలకు ఇంత అన్యాయం చేస్తున్నా ఆయా రాజకీయ పార్టీలలో ప్రముఖంగా ఉండి మాట్లాడకుండా నిమ్మకుండిపోయిన బీసీ నాయకులను గుర్తిస్తున్నామని వారు ఎన్నికల్లో పోటీ చేస్తే చిత్తుగా ఓడించేందుకు మాత్రం ఎనలేని కృషి చేస్తానన్నారు. తనకు రాజకీయ పదవులు లేకపోయినా తనను ఆదరించిన వారందరికి ధన్యవాదాలు తెలిపారు. తనను సహాయం కోరిన వారిని తన స్థాయిలో పనులు చేసి వారికి భరోసా కల్పిస్తున్నట్లు చెప్పారు. బిసిలు ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నా రాజకీయంగా వెనకబాటు పడుతున్న వారిని చైతన్యం చేయడమే బీసీ ప్రజా సంక్షేమ సంఘం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. గతంలోలా బీసీలను మోసం చేయాలని చూస్తే ఊరుకోమని తెలిపారు. అనంతరం వాసంశెట్టిని పుష్పగుచ్ఛాలు అందించి శాలువాలు కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా తన జన్మదిన శుభా కాంక్షలు తెలిపిన వారందరికీ వాసంశెట్టి ధన్యవాదాలు.



# మనుషుల్ని కాల్చేస్తేనే కేసు నమోదు..?

**– మాకవరపాలెం ఎస్ఐ తీరు హాస్యాస్పదం, కేసు నమోదు చేయని వైనం**

**– జిల్లా ఎస్పీ ఎదుట ధర్నాకు సిద్ధం అవుతున్న జి.కోడూరు దళితులు**



నర్సీపట్నం, (విజయభాను న్యూస్) : నిరసన వ్యక్తం చేస్తున్న వారి టెంట్ ను తగులబెట్టేసారంటూ మాకవరం పోలీస్ స్టేషన్ కు ఫిర్యాదు కేసు నమోదు చేయకపోవడం హాస్యాస్పదంగా ఉందని. జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు ఎం అప్పలరాజు ఆరోపించారు.వివరాల్లోకి వెళితే గత కొంతకాలంగా జీ కోడూరు రెవెన్యూ పరిధి 332 సర్వేనెంబర్ కు ఆనుకొని ఉన్న దళితులు యొక్క డి పట్టా భూములపై తమ హక్కులు కాలరాయ వద్దంటూ నిరసన వ్యక్తం చేస్తున్నారు. గతంలోనే కారుతో గుద్దించి చంపేస్తానంటూ.... మీ పట్టాలు రద్దు చేయిస్తానంటూ... తక్కువ జాతి వారులారా అంటూ బహిరంగంగా దూషించిన రాజాసాగి నాగ వెంకట సూర్యనారాయణ రాజే ఈ పని అంతా చేయించాడని అతిమూరి చినదేముడు, పెంటయ్య, అప్పారావు,కాతా మారేషు, తదితరులు అనుమానం వ్యక్తం చేశారు. సంఘటన స్థలానికి జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు ఎమ్ అప్పలరాజు బాధితులతో కలిసి వెళ్లి సందర్శించారు. అనంతరం పోలీస్ స్టేషన్ లో ఎస్సై రామకృష్ణకు ఫిర్యాదు చేసినా లీగల్ ఒపీనియన్ పేరుతో దోషులకు కొమ్ము కాసే విధంగా ఎస్ఐ రామకృష్ణ వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.జిల్లా ఎస్పీ కార్యాలయం ఎదుట ధర్నా చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు సమాచారం.

# పుదుచ్చేరి సీఎస్ ను కలిసిన బీసీ సేన

**ప్రధాన కార్యదర్శి మల్లాడి సత్తిబాబు**



యానం, విజయభాను న్యూస్ : యానం కేంద్ర పాలిత ప్రాంతం యానం నియోజకవర్గం పలు ఫిర్యాదుల మేరకు పుదుచ్చేరి చీఫ్ సెక్రటరీ రాకేష్ వర్మ యానం పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా ఆంధ్రప్రదేశ్ బీసీ సేన ప్రధాన కార్యదర్శి మల్లాడి సత్తిబాబు ప్రభుత్వ అతిథి గృహం నందు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ నేపథ్యంలో యానం సంబంధించి పలు అభివృద్ధి కార్యక్రమాలపై పెండింగ్ లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని సత్తిబాబు కోరారు. అనంతరం యానం నియోజకవర్గం లో రొయ్యల ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేయాలని, పేద మహిళలకు ఎంతగానో ఈ రొయ్యల ప్రాసెసింగ్ యూనిట్ ఉపయోగ పడుతుందని సత్తిబాబు సీఎస్కు వివరించారు. యువతకు ఉపాధి కల్పించాలని, కేంద్రం ద్వారా అమలవుతున్న అనేక స్కీములు యానంలో కూడా ఇంప్లిమెంట్ చేయాలని బీసీ సేన ప్రధాన కార్యదర్శి మల్లాడి సత్తిబాబు కోరారు.

ఈ కార్యక్రమం చివరగా మల్లాడి సత్తిబాబు సీఎస్ ను ఘనంగా దుస్సాలువతో సత్కరించారు.

# యువ ఓటర్ల నమోదుపై దృష్టి

**– కలెక్టర్ నాగలక్ష్మి**



విజయనగరం, విజయ భాను న్యూస్ : జిల్లాలో వచ్చే జూలై నుంచి ప్రారంభమయ్యే ఓటర్ల జాబితా సంక్షిప్త సవరణ కార్యక్రమం ఎంతో కీలకమైనదని, ఆయా నియోజక వర్గాల ఇఆర్ఒలు ప్రత్యేక దష్టి సారించి తప్పొప్పులు లేని ఖచ్చితమైన ఓటర్ల జాబితా రూపొందే దిశగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ నాగలక్ష్మి ఆదేశించారు. ఇంటింటికీ వెళ్లి ఓటర్లను గుర్తించే కార్యక్రమం చేపట్టడం ద్వారా ఓటర్ల జాబితా స్వచ్ఛీకరణ సాధ్యమవుతుందని అన్నారు. ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమంపై రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముఖేష్ కుమార్ మీనా అన్ని జిల్లాల కలెక్టర్‌లు, జాయింట్ కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అనంతరం జిల్లాలోని ఇఆర్ఒలతో కలెక్టర్ ఓటర్ల జాబితా సవరణపై చర్చిం చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నాడు-నేడులో భాగంగా జిల్లాలోని చాలా పాఠశాలల్లో అదనపు వసతులు సమ కూరా యని, ఏదైనా పోలింగ్ బూత్‌లు ఇరుకు గదుల్లో వున్నట్లయితే అటువంటి చోట కొత్తగా నిర్మించిన పాఠశాల భవనాల్లోకి పోలింగ్ కేంద్రాన్ని మార్చేలా ప్రతిపాదనలు చేయాలని ఆదేశించారు. 18-19 సంవత్సరాల యువతను ఓటర్లుగా నమోదు చేయించాలన్నారు. ఇంటింటికీ వెళ్లి ఓటర్ల గుర్తింపు సర్వే చేసే సమయంలోనే ఈ యువతను గుర్తించా లన్నారు. అదేవిధంగా ఒకే వ్యక్తికి పలు నియోజకవర్గాల్లో ఓటులేకుండా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ఓట్ల తొలగింపు ప్రక్రియలో ఎంతో అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. సమావేశంలో జెసి మయూర్ అశోక్, జిల్లా రెవిన్యూ అధికారి ఎం.గణపతిరావు, ఆర్‌డిఒలు ఎం.వి. సూర్యకళ, అప్పారావు, ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్‌లు సూర్య నారాయణ, సుదర్శన దొర, పద్మలీల, నూకరాజు, మున్సిపల్ కమిషనర్‌లు బాలాజీ ప్రసాద్, కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

# తప్పుల్లేని ఓటర్ల జాబితా రూపకల్పన: జేసీ



కాకినాడ, విజయభాను న్యూస్ : జిల్లాలో తప్పుల్లేని ఓటర్ల జాబితా రూపకల్పనకు సమన్వయంతో పనిచేయాలని సంయుక్త కలెక్టర్ ఇలక్కియ సూచించారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేశ్‌కుమార్ మీనా అమరావతి నుంచి కలెక్టర్లు, జేసీలు, ఈఆర్వోలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వ హించారు. కలెక్టరేట్ నుంచి జేసీ, ఈఆర్వోలు హాజరయ్యారు. ఓటర్ల ప్రత్యేక సంక్షిప్త సవరణ జాబితా-2024పై ఆయన సమీక్షించారు. ఓటర్ల జాబితాపై అభ్యంతరాల స్వీకరణ, ఫొటో ఓటరు గుర్తింపుకార్డుల ముద్రణ, సాధారణ ఎన్నికలకు సన్నద్ధత, కొత్త ఓటర్ల చేరిక వంటి అంశాలపై సూచనలు చేశారు. అనంతరం జేసీ అధికారులతో సమీక్షించారు. ఓటర్ల ప్రత్యేక సంక్షిప్త జాబితా సవరణపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అర్హత ఉన్నవారిని ఓటర్ల జాబితాలో చేర్చేందుకు చర్యలు తీసుకోవా లన్నారు. బూత్‌స్థాయి అధికారులు క్షేత్ర స్థాయిలో ఓటర్ల జాబితాపై అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. డీఆర్వో కె.శ్రీధర్‌రెడ్డి, ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు కె.సుబ్బా రావు, కె.మనోరమణ, ఎస్‌వీఎస్ సుబ్బలక్ష్మి, ఎన్‌వీవీ సత్యనారాయణ, జే.సీతారామారావు, కలెక్టరేట్ ఎన్నికల విభాగం ఉప తహసీల్దారు ఎం.జగన్నాథం, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ మంత్రిని కలిసిన సత్తిబాబు



యానాం, విజయభాను న్యూస్ : యానం కేంద్ర పాలిత ప్రాంతం ఏపీ బీసీ సేన ప్రధాన కార్యదర్శి మల్లాడి సత్తిబాబు ఆంధ్రప్రదేశ్ పౌర సరఫరాల శాఖ మంత్రి కారుమూరు వెంకట నాగేశ్వరరావు బీసీ సేన ప్రధాన కార్యదర్శి మల్లాడి సత్తిబాబు భీమవరంలోని జగన్ ఆణిముత్యాలు కార్యక్రమంలో హాజరయ్యారు. ఇందులో భాగంగా మంత్రిని మర్యాద పూర్వకంగా కలిసేందుకు ఈ కార్యక్రమానికి హాజరైనట్లు మల్లాడి సత్తిబాబు తెలిపారు. మంత్రిని కలిసినందుకు చాలా సంతోషంగ ఉందని ఆయన అన్నారు.

ఈ నేపథ్యంలో...

బీసీలపై రాష్ట్రంలో జరుగుతున్న దాడులను అరికట్టేందుకు చర్యలు తీసుకునేలా చూడాలని ఆయనను కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు బీసీ నాయకులు, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి నేతలు కృషి చేయాలి




శ్రీకాకుళం, విజయభాను న్యూస్ : విభజన అనంతరం ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ అన్ని విధాలా వెనుకబడి ఉందని అభివృద్ధి చెందు తున్న రాష్ట్రాలకు దీటుగా రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి కోసం అన్ని పార్టీల నేతలంతా సమష్టిగా కృషిచేయాలని అంబేద్కర్ విశ్వవిద్యాలయం ప్రధానాచార్యులు, మేధావుల చర్చాగోష్ఠి ఐక్య కార్యాచరణ కమిటీ ఛైర్మన్ బిడ్డికి అడ్డయ్య అన్నారు. వర్సిటీలో 'రాష్ట్ర విభజన హామీలు, అమలు - కేంద్ర ప్రభుత్వ పాత్ర' అనే అంశంపై మేధావుల చర్చా గోష్ఠి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర విభజన అనంతరం కేంద్రం ప్రత్యేక హోదా ఇస్తామని హామీ ఇచ్చినా ఇంతవరకూ నెరవేర లేదన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టు పూర్తిచేసేందుకు కేంద్రం సకాలంలో సహకారం అందిస్తే నిర్మాణం పూర్తయి రాష్ట్ర అభివృద్ధికి అవకాశం ఉంటు ందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉన్నత విద్యలో బోధన, బోధనేతర ఉద్యోగాల నియామకం, కాంట్రాక్ట్, కార్పొరేషన్ ఉద్యోగు లకు ఇచ్చిన హామీలను, ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చిన డీఏలు, ఇతర ఆర్థిక ప్రయోజనాలు నెరవేర్చాలని పేర్కొన్నారు.తమిళంకు ప్రాచీన హోదా ఇచ్చిన కేంద్రం తెలుగు భాషకు ప్రాచీన హోదా ఇవ్వాల్సి ఉన్నా ఇవ్వలేదన్నారు.

# అన్ని గ్రామాలకూ తారురోడ్డు

గుర్ల, విజయభాను న్యూస్ : చీపురుపల్లి నియోజకవర్గంలో అన్ని గ్రామాలకూ తారురోడ్డు నిర్మించేలా చర్యలు తీసుకుంటామని విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. విజయనగరం-పాలకొండ రోడ్డు నుంచి పెనుబర్తికి ఇటీవల పెనుబర్తి వచ్చారు. ఆయన మాట్లాడుతూ రోడ్డు లేని గ్రామం ఉండకూడదన్నారు. సర్పంచి మాధవి గ్రామంలో తాగునీరు, విద్యుత్తు లోఓల్టేజీ సమస్యలతో ఇబ్బందులు పడుతున్నామని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆయన రూ.కోటితో ఇంటింటికీ కుళాయి పథకం ద్వారా వచ్చే ఏడాదికి తాగునీరు అందిస్తామన్నారు. విద్యుత్తు సమస్య పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని ట్రాన్స్‌కో అధికారులను ఆదేశించారు.

# వడదెబ్బతో కూరగాయలు ప్రియం

**సామాన్యులపై భారం**



యలమంచిలి, విజయభాను న్యూస్ : మండుతున్న ఎండలతో పాటు మార్కెట్‌లో కూరగాయల ధరలు మంట పుట్టిస్తున్నాయి. దీంతో సామాన్య మధ్య తరగతి వారిపై మోయలేని ఆర్థిక భారం పడుతోంది. ఉల్లిపాయలు మాత్రమే కేజీ రూ.15లకు దొరుకుతున్నాయి. ఉదయం లేచాక తాగే టీ నుంచి అన్ని కూరల్లో వాడుకునే అల్లం ధర రికార్డు స్థాయిలో పెరిగింది. దీంతో కొనాలంటేనే భయపడుతున్నారు. కేజీ ధర రూ.370లకు చేరింది. గత నెలలో కేజీ రూ.90లకు విక్రయించేవారు. విశాఖ మన్యం నుంచే అల్లం సరఫరా అయ్యేది. ప్రస్తుతం దిగుమతులు లేకపోవడంతో బెంగళూర్ నుంచి వస్తోంది. రవాణా ఛార్జీలు పెరిగిపోవడం వల్ల దీని ధర పెరిగిందని వ్యాపారులు చెబుతున్నారు. కేజీ టమోటా రూ.20 నుంచి రూ.40లకు చేరింది. కేజీ టమోటా కొంటే పావు కేజీ వరకు దెబ్బతిన్నవే ఉంటున్నాయి. వంకాయలు కేజీ రూ. 25 నుంచి రూ.60లకు పెరిగింది.

# 20 న ఇస్కాన్ జగన్నాథ రథయాత్ర

## - ఇస్కాన్ అధ్యక్షుడు సాంబ దాస్



రాంనగర్ (విజయభాను న్యూస్) : అంతర్జాతీయ కృష్ణ చైతన్య సంఘం (ఇస్కాన్) విశాఖపట్నం శాఖ ఆధ్వర్యంలో జగన్నాథ రథయాత్ర మహోత్సవమును సంప్రదాయ పూరిజగన్నాథ రథయాత్ర పద్ధతిన పవిత్ర ఆషాడ శుక్ల ద్వితీయ తిథి పర్వదినము జూన్ 20 వ తేదీ విశాఖపట్నం నగరంలో వరుసగా 16 వ సారి అత్యంత వైభవోపేతంగా నిర్వహించనున్నామని ఇస్కాన్ అధ్యక్షుడు సాంబదాస్ వెల్లడించారు. శనివారం మీడియా సమావేశంలో అయన మాట్లాడుతూ ఈ సంవత్సరం కూడా శ్రీ జగన్నాథ, బలదేవ, సుభద్రాదేవిలు వేరువేరుగా మూడు రథములలో ఒకేసారి ఊరేగుతూ భక్తులకు దర్శనభాగ్యం కల్పించనున్నారు. వేరొక చిన్న రథంపై ఇస్కాన్ సంస్థాపకాచార్యులైన శ్రీలప్రభుపాదుల వారి విగ్రహమూర్తి ఏర్పాటుచేయడమైనది. ఈ రథయాత్ర అలంకరణ కొరకు ఒడిషా లోని పిప్పిలి నుండి ప్రత్యేక అలంకరణ సామాగ్రి తీసుకు వచ్చామని తెలియజేశారు.ఈ రథాయాత్రలో ఉపయోగించే రథాలు ప్రత్యేకంగా యంత్ర నిర్మితమైన 37 అడుగుల రథగోపురాన్ని కలిగి వున్నాయి అని తెలిపారు. రథగోపురము ఎత్తును ట్రాఫిక్ అవసరాలకు అనుగునంగా తగ్గించుకునే, పెంచుకునే వెసులుబాటు ఇస్కాన్ రథయాత్ర ప్రత్యేకత అన్నారు. ఇస్కాన్ మాతాజీ నితాయి సేవిని మాట్లాడుతూ, ఈ రథాయాత్ర జూన్ 20 మంగళవారం సాయంత్రం 4 గంటలకు పాతజైలు రోడ్, విశాఖ మహిళా కళాశాల ఎదురుగా గలపార్కింగ్ వద్ద బయలుదేరి, ఎల్.ఐ.సి. భవనం, డాబాగార్డెన్స్, జగదాంబ కూడలి చేరుకొని, అక్కడి నుంచి వాల్తేరు మెయిన్ రోడ్ మీదుగా సిరిపురం గురజాడ కళాక్షేత్రం వద్ద రాత్రి ఏడు గంటలకు ముగుస్తుంది అన్నారు. దారి పొడవునా ఆంధ్ర ప్రదేశ్ లోని వివిధ ప్రదేశాలు, బెంగాల్, ఒరిస్సాల నుంచి వచ్చిన వివిధ భక్తులు నృత్య కీర్తనలు చేయనున్నారు అని పేర్కొన్నారు.

ఎన్నో కోలాట మండలులు కోలాటము చేస్తూ ఆ జగన్నాథుని రథ యాత్రకు మరింత శోభను తీసుకు రానున్నారు. దారి పొడవునా భక్తులందరుకూ కాజా, పులిహోర ప్రసాదవితరణ చేస్తానన్నారు. వివిధ పాఠశాలలు, కళాశాలల నుంచి సుమారు 500 మంది విద్యార్థులు ఈ దివ్య ఉత్సవములో జగన్నాథునికి సేవ చేయడానికి స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు. ఈ జగన్నాథుని నగర యాత్రలో వేలాదిలక్షలాది మంది సాధారణ భక్తులు స్వామిని దర్శించుకుని స్వామి వారి తీర్థ ప్రసాదాలను స్వీకరిస్తారు. రథయాత్ర తుది గమ్యస్థాన మైన గురజాడ కళాక్షేత్రం చేరుకున్న తరువాత అక్కడ భక్తులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించి శ్రీమాన్ సాంబ ప్రభు , పూజ్య నితాయి సేవినీ మాతాజీ వారి ముఖ పద్మాల నుంచి వెలువడే జగన్నాథ స్వామివారి లీలావిశేషాలను ఆస్వాదించనున్నారు. భక్తులు జగన్నాథ స్వామి వారికి భక్తి పూర్వక హృదయాలతో చేసిన 501 రకాలైన ప్రత్యేక వంటకాలను అందించనున్నారు.

# ఎన్నికలకు ఫార్ములా రెడీ చేశాం, ఇక రంగంలోకి దూకడమే..

లక్నో: త్వరలో జరగబోయే ఎన్నికల్లో బీజీపీని ఓడించాలంటే విపక్షాలు ఐక్యంగా పోరాడటమొక్కటే మార్గమన్నారు సమాజ్ వాది పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్. ఈ సందర్భంగా ఐక్య ప్రతిపక్ష కూటమి విధానాలపై తమ పార్టీ ధృక్కోణాన్ని వివరిస్తూ 80 మందిని ఓడించి, బీజేపీని తరిమికొట్టండని నినదించారు. 2024 జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీకి దారుణ ఓటమి తప్పదని.. బీసీలు, దళితులు, మైనారిటీలే బీజేపీని ఓడిస్తారన్నారు అఖిలేష్ యాదవ్. ఈసారి ఎన్నికల్లో బీజేపీని ఓడించడానికి మా దగ్గరొక ఫార్ములా ఉంది. ఐక్య ప్రతిపక్ష కూటమి నుండి పెద్ద జాతీయ పార్టీలు మాకు మద్దతిస్తే 80 మంది బీజేపీ ఎంపిలను ఓడిస్తాం.. బీజేపీని తరిమికొడతాం. అందుకే యూపీలో "80 గెలుద్దాం, బీజేపీని తరిమేద్దాం.." అన్న నినాదంతో ఎన్నికలకు సిద్ధమవుతున్నామని అన్నారు. బీజేపీయేతర పార్టీలన్నీ ఐక్యంగా పోరాడాలన్న సంకల్పంతో ఐక్య ప్రతిపక్ష కూటమిగా ఏర్పడిన విషయం తెలిసిందే. అయితే సమాజ్ వాది పార్టీ గతంలో కూడా కాంగ్రెస్, బీఎస్పీ పార్టీలతో పొత్తు పెట్టుకున్న ప్రస్తావన తీసుకురాగా తామెప్పుడు ఎవరితో పొత్తు పెట్టుకున్నా నిజాయతీగానే వ్యవహరించామని ఎప్పుడూ సీట్ల కోసం పట్టుబట్టలేదని గుర్తు చేశారు.

# స్వరూపానందేంద్ర ఆశీస్సులు అందుకున్న ప్రత్తిపాడు ఎమ్మెల్యే



పెందుర్తి (విజయభాను న్యూస్) : కాకినాడ జిల్లా ప్రత్తిపాడు ఎమ్మెల్యే పర్వత పూర్ణచంద్ర ప్రసాద్ శనివారం విశాఖ శ్రీ శారదాపీఠాన్ని సందర్శించారు. రాజశ్యామల అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పీఠాధిపతులు స్వరూపానందేంద్ర స్వామి ఆశీస్సులు అందుకున్నారు. పీఠాధిపతులు ఏటా రిషికేష్ లో చేపట్టే చాతుర్మాస్య దీక్ష వచ్చే నెల(జూలై) 3వ తేదీన ప్రారంభం కానుంది. దీక్ష కోసం స్వరూపానందేంద్ర, స్వాత్మానందేంద్ర స్వాములు 21వ తేదీన విశాఖ నుండి బయలుదేరుతున్నారు. ఈ నేపథ్యంలో పీఠాధిపతులను ప్రత్తిపాడు ఎమ్మెల్యే కలిసి ఆశీస్సులు తీసుకున్నారు.

# పంచాయతీ ఎన్నికల్లో కేంద్ర బలగాల మోహరింపు..సుప్రీంను చేరిన బెంగాల్ ప్రభుత్వం

పశ్చిమ బెంగాల్:పంచాయతీ ఎన్నికల్లో కేంద్ర బలగాలను మోహరించాలనే కలకత్తా హైకోర్టు ఆదేశాలపై పశ్చిమ బంగాల్ ప్రభుత్వం, రాష్ట్ర ఎన్నికల కమిషన్(ఎస్ఈసీ) సంయుక్తంగా సుప్రీంకోర్టును ఆశ్రయించాయి. రాష్ట్ర ప్రభుత్వం, ఎస్ఈసీ సమావేశమైన అనంతరం ఈ మేరకు నిర్ణయం తీసుకున్నాయి. గురువారం నుంచి 48 గంటలపాటు పంచాయతీ ఎన్నికల్లో కేంద్ర బలగాలను మోహరించాలని హైకోర్టు ఎస్ఈసీని ఆదేశించింది.


పంచాయతీ ఎన్నికల నామినేషన్ సందర్భంగా అల్లర్లు చెలరేగిన జిల్లాల్లో కేంద్ర బలగాలను మోహరించాలని జస్టిస్ టీఎస్ శివజ్ఞానం నేతృత్వం వహించిన డివిజన్ బెంచ్ ఆదేశాలు జారీ చేసింది. అల్లర్లు చెలరేగిన జిల్లాల్లో కేంద్ర బలగాలను మోహరించాలని ప్రతిపక్ష నేత సువేందు అధికారి, కాంగ్రెస్ ఎంపీ అధిర్ రంజన్ చౌదరి ధర్మాసనాన్ని ఆశ్రయించారు. 2021 కలకత్తా మున్సిపల్ ఎన్నికల్లో, 2022లో మున్సిపల్ ఎన్నికల్లో హింసాకాండ జరిగిన నేపథ్యంలో హైకోర్టు కేంద్ర బలగాలను నియమించాలని ఎస్ఈసీకి ఆదేశించింది. జూన్ 9న పంచాయతీ ఎన్నికలకు నామినేషన్ దాఖలు చేసే సందర్భంగా బెంగాల్ అంతటా పలు జిల్లాల్లో అల్లర్లు చెలరేగాయి. అల్లరిమూకలు బాంబులు విసిరారు. ఈ అంశంపై ప్రతిపక్ష పార్టీలు బీజేపీ, సీపీఐఎంలు అధికార టీఎంసీని విమర్శించాయి. ప్రతిపక్ష పార్టీల నాయకులకు వ్యతిరేకంగా ప్రభుత్వమే అందోళనకారులకు మద్దతునిస్తోందని ఆరోపించారు.

### గిరిప్రదిక్షణ ఉత్సవంపై వివిధ శాఖా అధికారులతో

# ఈఓ సమీక్షా సమావేశం

## సమిష్టి కృషితో సింహగిరి ప్రదక్షిణ విజయవంతము

## స్వచ్ఛంద సంస్థల పాత్ర ప్రశంసనీయం : ఈవో డి భ్రమరాంబ



సింహాచలం, (విజయభాను న్యూస్) : జూలై 2వ తేదీన జరగ బోయే గిరిప్రదిక్షిణ ఉత్సవాన్ని ఆందరి సహకారంతో పూర్తిస్థాయిలో విజయవంతం చేద్దామని సింహాచలం ఆలయ ఈవో డి భ్రమరాంబ అన్నారు.శనివారం ఇక్కడ సింహాచలం దేవస్థానం పరిపాలన భవనం కార్యాలయం మరియు సింహగిరి కళ్యాణ మండపంలో దేవస్థానం అధికారులు ట్రాఫిక్ సివిల్ పోలీసులు జీవీఎంసీ శానిటేషన్ విద్యుత్ మెడికల్ హెల్త్ ఫైర్ ఆ ర్టీసీ పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో ఈవో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. తొలుత ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరాజు గిరిప్రదక్షిణ ఏర్పాట్లును వారికి వివరించారు. గత ఏడాది ఎన్ని స్వచ్ఛంద సంస్థలు పాల్గొన్నారు, ఎవరు ఎక్కడ ఏటువంటి స్టాల్స్ యేర్పాటు చేశారన్న వివరాలు తెలియజేశారు. అనంతరం పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు మాట్లాడుతూ గిరి ప్రదక్షిణ లో తాము ఈ యేడాది కూడా పూర్తిస్థాయిలో భాగస్వాములు కానున్నట్లు చెప్పారు. చోడవరం ప్రాంతానికి చెందిన ఒక సంస్థ ప్రతినిధి మాట్లాడుతూ తాము నూతన గోశాలలో 10,000 మందికి అన్న ప్రసాదము ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే మరికొన్ని సంస్థలు ప్రతినిధులు మాట్లాడుతూ పులిహోర, పొంగలి. దద్దోజనం, పాలు, మందులు, పండ్లు, బిస్కెట్లు. మజ్జిగ మంచినీరు అన్నప్రసాదాలు ఏర్పాటు చేస్తామని ఈఓ కి తెలిపారు. గత ఏడాది సుమారు 70 స్వచ్ఛంద సంస్థలు భాగస్వాములు కావడం జరిగిందని ఈ యేడాది వారందరి సహకారం తీసుకుందామని ఈఓ తెలిపారు.

అనంతరం స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులనుద్దేశించి ఆలయ ఈవో భ్రమరాంబ మాట్లాడుతూ గత ఏడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా దేవస్థానం నిర్దేశించిన ప్రాంతాల్లో స్టాల్స్ ఏర్పాటు చేసి భక్తులకు తమ వంతు సహకారం అందించాలని కోరారు. అలాగే దేవస్థానం తరపున వసతి, మంచినీరు వంటి సదుపాయాలు సదరు సంస్థలకు ఏర్పాటు చేస్తామన్నారు. ఈ యేడాది కొండ చుట్టూ సుమారు 27 దేవస్థానం స్టాల్స్ యేర్పాటు చేయ నున్నట్లు అలాగే కాలి నడకన సింహ గిరి ప్రదక్షిణ చేసిన భక్తులకు ఆన్ని సదు పాయాలు కల్పిస్తున్నట్లు ఈఓ తెలిపారు. సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు గంట్ల శ్రీను బాబు మాట్లాడుతూ గత ఏడాది గిరిప్రదక్షిణ ఉత్సవం పూర్తిస్థాయిలో విజయవంతం అయింది అన్నారు. ఈ ఏడాది కూడా అన్ని విభాగాలను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు . లక్షల్లో రానున్న భక్తులకు మెరుగైన సదుపాయాలు కల్పించేందుకు ఎవరి స్థాయిలో వారు కృషి చేయాలన్నారు.. త్వరలోనే ఏర్పాట్లు పూర్తి చేసుకుని సన్నద్ధము కావాలన్నారు.. సేవా సంస్థలకు గతము లో మాదిరి గానే దేవస్థానం తరపున ప్రశంశా పత్రాలు అందచేయాలని కోరగా ఈఓ బ్రమరాంబ సానుకూలముగా స్పందించారు..సమావేశములో ఈఈ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరాజు రాంబాబు, ఎ ఈ హరి ప్రధాన అర్చకులు గొడవర్తి శ్రీనివాస ఆచార్యులు ఇతర వైదికులు

# స్వచ్ఛ సర్వేక్షన్-2023 కు సన్నద్ధం కండి

## - జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయి కాంత్ వర్మ



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : స్వచ్ఛ సర్వేక్షన్-2023 కు సిద్ధం కావాలని జీవీఎంసీ కమిషనర్ సీ.ఎం.సాయి కాంత్ వర్మ జీవీఎంసీ ఉన్నతాధికారులను ఆదేశించారు. శనివారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోనే ఆయన ఛాంబర్ లో జీవీఎంసీ ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖ నగరాన్ని సుందర నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు స్వచ్ఛ సర్వేక్షన్ 2023లో విశాఖ నగరాన్ని మొదటి స్థానంలో నిలిపేందుకు ప్రతి పాయింట్ ను పరివేక్షిస్తూ ముందుకెళ్లాలన్నారు. రెడ్యూస్, రియుజ్ రీసైకిల్ పట్ల ప్రజలకు మరింత అవగాహన కల్పించాలని, ప్రతి జోన్లో త్రిబుల్ ఆర్ సెంట్రల్ ను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అవసరం ఉందన్నారు. అన్ని ప్రాసెసింగ్ సెంటర్లకు, వాటర్ బాడీలకు జియో ట్యాగింగ్ చేయాలని, భవన నిర్మాణ వ్యర్థాల తొలగింపు పట్ల ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని పట్టణ ప్రణాళిక అధికారిని ఆదేశించారు. అన్ని వాహనాలకు మరమత్తు నిర్వహించి సవ్యంగా పనిచేసే విధంగా చూడాలని మెకానికల్ కార్యనిర్వాహక ఇంజనీర్ని ఆదేశించారు. నగరాన్ని మరింత సుందరంగా తీర్చిదిద్దేందుకు గార్డెన్స్ ఆధునికరణ, ప్లాస్టిక్ వ్యర్థాలతో కళారూపాలు మొదలైనవి చేపట్టాలని మొక్కల విభాగపు అధికారులను ఆదేశించారు. ఇకో-వైజాగ్, పర్యావరణ పరిరక్షణ, ప్లాస్టిక్ ప్రత్యామ్నాయ వస్తువులు పట్ల ప్రజలకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు కల్పించే విధముగా చూడాలని, నగరంలో ప్రజా మరుగుదొడ్లు, పారిశుద్ధ్యం పనులకు, పారిశుద్ధ్య కార్మికులకు కావలసిన పనిముట్లను సిద్ధం చేసుకోవాలని ప్రజా ఆరోగ్యపు అధికారిని ఆదేశించారు. రానున్న స్వచ్ఛ సర్వేక్షన్ 2023 కు అంతా సిద్ధంగా ఉండాలని కమిషనర్ ఆదేశించారు.

# "మత్తు" మహమ్మారిని పారద్రోలండి

## - పెందుర్తి ఎస్ ఐ జె సురేష్



పెందుర్తి (విజయభాను న్యూస్) : యువతను మత్తులో ముంచేత్తుతూ, వారి భవితకు పరిణమిస్తున్న మాదకద్రవ్యాల వినియోగం పట్ల అప్రమత్తంగా ఉండాలని పెందుర్తి పోలీస్ స్టేషన్ ఎస్ ఐ జె సురేష్ అన్నారు. ఈనెల 26న మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకొని శనివారం పురుషోత్తపురం, హెచ్.పీ కాలనీలోని కంఫర్ట్ హోమ్స్ గేటెడ్ కమ్యూనిటీ ప్రాంగణంలో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన నివాసితుల్ని ఉద్దేశించి మాట్లాడుతూ విశాఖపట్నం డ్రగ్ వినియోగంలో, రవాణాలో ప్రముఖంగా విచారకరమన్నారు. ముఖ్యంగా తల్లిదండ్రులు వారి పిల్లల ప్రవర్తనలో మార్పును ఉండాలని, ప్రత్యేక దృష్టి పెట్టడం ద్వారా వారి గమనాన్ని మనం నిర్దేశించగలమన్నారు. డ్రగ్ వ్యాపారులు యువతను టార్గెట్ చేసుకుని తమ వ్యాపారం విస్తృతం చేసుకునే విధానాన్ని వివరించారు. యువశక్తిని నిర్వీర్యం చేస్తూ కోట్లాది జీవితాల్ని క్రూరంగా బలిగొంటున్న మాదక ఉగ్రవాదాన్ని ఉపేక్షించడం జాతి భవితకే తీరని చేటు అన్నారు. ఆరోగ్యానికి హానికరమైన డ్రగ్స్ వాడినా, అమ్మినా చట్టపరంగా నేరమన్నారు. ఈ నేరగాళ్ళ భరతం పట్టేందుకు తాము తీవ్రంగా కృషి చేస్తున్నామన్నారు.14 500 ఫోన్ ద్వారా వారి ఉనికిని తమకు తెలియపరచాలన్నారు. సచివాలయంలో పోలీస్ విధులు నిర్వహిస్తున్న రత్నం, ప్రసన్న మాట్లాడుతూ ఆన్ లైన్ మోసాలకు గురవుతున్న నగర ప్రజలు, బోగస్ ఫైనాన్స్ సంస్థల పట్ల అప్రమత్తం కావాలని సూచించారు. కంఫర్ట్ హోమ్స్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు వివి రమణమూర్తి, ఎంఎస్ శ్రీనివాసు, కేడిఆర్ రెడ్డి, ఏవి నాగభూషణరావు, వి ఉమామహేశ్వరరావు, బిటి రావు, సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com